# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక






అమలాపురం | సంపుటి : 10 సంచిక : 15 | ఎడిటర్ : అయితాబత్తుల రాజశేఖర్ | శుక్రవారం 07 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amlapuram Vol:10 Issue : 15 07-03-2025 Edirtor : AITHABATHULA RAJASEKHAR Pages : 8 Rs: 5/-






## విలువలతో కూడిన రచనలు.. భావితరాలకు అవసరం

ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం 'ప్రపంచ చరిత్ర'

: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు

నా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి

ప్రపంచం పోకడలపై అధ్యయనం చేసి ఇటువంటి పుస్తకం తెలుగులో రాయడం అద్భుతం

విశాఖపట్నంలో మాజీమంత్రి దగ్గబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణకు హాజరైన సీఎం







6అమరావతి మార్చి 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
విలువలతో కూడిన రచనలు భవితరాలకు అవసరమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గురువారం గీతం యూనివర్శిటీలో జరిగిన దగ్గుపాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ఔ% ఉత్సాహం కల్పించే ఇలాంటి ఒక పుస్తకం రాయడం, అందులో చరిత్ర రాయడం అంత సులభం కాదన్నారు. అరిస్టాటిల్ అన్నట్టు చరిత్ర రాసినవారు గెలిచిన వారు అయితే ఆ రాత విధానం వేరుగా ఉంటుందని పేర్కొన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు చరిత్ర మొత్తం కేవలం 350 పేజీల్లో రాయడం గమనార్హమని, అదే అతని నైపుణ్యానికి కొలమానమని కొనియాడారు. ఆయన సొంత అనుభవాలను కూడా అందులో చొప్పించడం గమనార్హమన్నారు. వెంకయ్య నాయుడు చెప్పినట్టు దేశ చరిత్రను అనేక అంశాల్లో అనేక మంది వారి ఆలోచనలకు అనుగుణంగా వక్రీకరించి రాశారు.. వెంకటేశ్వరరావు ఉన్నది ఉన్నట్టు చెప్పారని ప్రశంసించారు. డీప్ డ్రైవ్ చేసి ఇలాంటి అద్భుత చరిత్ర రాయటం చాలా గొప్ప విషయమన్నారు. ట్రంప్ తరువాత ఏమిటి అన్న చరిత్ర కూడా మీరు రాయాలని నిర్మలా సీతారామన్ సూచించారు.

**మరొక పుస్తకం రాయాలి అని కోరుకుంటున్నా..**

%భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు నాకు చాలా

- తరువాయి 2లో..

## ఏపీ ప్రభుత్వం.. వాట్సాప్ ద్వారా మరిన్ని సేవలు

అమరావతి మార్చి 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చిన సేవల సంఖ్య రెండు వందలకు చేరుకుంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించడం కోసం " మన మిత్ర " పేరుతో దేశంలోనే తొలిసారి ఏపీ ప్రభుత్వం వాట్సాప్ సేవలను ప్రారంభించింది. అన్ని రకాల సర్టిఫికెట్లు, హాల్ టికెట్లు, రెవిన్యూ శాఖకు సంబంధించిన ల్యాండ్ రికార్డుల సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా ప్రజలు పొందేలా ఏర్పాట్లు చేశారు.
ఏపీ ప్రభుత్వం వాట్సాప్ ద్వారా తొలివిడతలో 161 సేవలను అందుబాటులోకి తాజాగా కరెంటు బిల్లులు, ఆస్తి పన్నులు, ఇతర ప్రభుత్వ చెల్లింపులు చేసుకోవచ్చునని ప్రభుత్వం ప్రకటించింది. తొలివిడతలో 161 సేవలను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ఆ సేవలను 200 కు పెంచింది.ఈ 200 సేవలతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు




- తరువాయి 2లో..

## టాప్-5 నగరాల్లో ఒకటిగా..
## అమరావతి అభివృద్ధి!

అమరావతి మార్చి 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రులకు కొత్త రాజధానిగా అమరావతి ప్రాంతం ప్రతిపాదించబడిన సంగతి తెలిసిందే. అయితే రాజకీయ పార్టీల మార్పుల ఈ ప్రాజెక్టుపై నీలినీడలు కమ్మేసి.. ఆలస్యం చేస్తూ వచ్చింది. అయితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావటంతో దీని పనులను ప్రస్తుతం వేగవంతంగా ముందుకు నడిపించాలని చూస్తోంది.

**ప్రపంచశ్రేణి రాజధాని నగరంగా..**

వివరాల్లోకి వెళితే అమరావతి రాజధాని ప్రాంతంలో దాదాపు 5 వేల ఎకరాల కంటే పెద్దదిగా డిజైన్ చేయబడింది. అయితే గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు రాష్ట్రాన్ని ఆర్థికంగా కుంగదీసే అవకాశాల కారణంగా ప్రజలపై



- తరువాయి 2లో..

## ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి: సిఎస్

### స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం & స్వచ్ఛాంధ్ర దినోత్సవం

అమరావతి మార్చి 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని శాఖలను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి ఆయన కార్యదర్శులు, శాఖాధిపతులతో వీడియో సమావేశం నిర్వహించి, స్వచ్ఛాంధ్రదినోత్సవాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.



**అనుభవాల సమీక్ష %డ% కార్యాచరణ**

ఇప్పటికే జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర దినోత్సవాలకు సంబంధించి ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, మార్చి 15న నిర్వహించే కార్యక్రమాన్ని మరింత విజయవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ దినోత్సవాన్ని నిర్వహించడంతో పాటు ఆయా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.

**ప్లాస్టిక్ నిషేధంపై కట్టుదిట్టమైన చర్యలు**

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్, ముఖ్యంగా ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం విధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. చేనేత %డ% జౌళి శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి, %మీావీజు%, ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డుల సహకారంతో పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించనున్నారు.

**స్వచ్ఛాంధ్ర దినోత్సవ కార్యక్రమాలు**

మున్సిపల్ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో:
- మెగా అర్బన్ క్లీన్ అప్ డ్రైవ్
- పార్కులు, మార్కెట్ల పరిశుభ్రత
- ప్లాస్టిక్ ఫ్రీ మార్కెట్ క్యాంపెయిన్
- డ్రైన్ల క్లీనింగ్, డీసిల్టింగ్ క్యాంపెయిన్

**పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి శాఖ:**
- స్వచ్ఛ గ్రామ సభ
- మోడల్ స్వచ్ఛ విలేజ్ అవార్డు
- హౌస్ హోల్డ్ వేస్ట్ సెగ్రిగేషన్ ట్రైనింగ్
- రూరల్ క్లీనింగ్ డ్రైవ్

**పర్యాటక శాఖ:**
- హెరిటేజ్ సైట్ క్లీనింగ్ డ్రైవ్
- ప్లాస్టిక్ ఫ్రీ టూరిస్ట్ జోన్
- హోలీ వాటర్ క్లీనప్

**కమాండ్ %డ% కంట్రోల్ సెంటర్లు**

ఈ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం రాష్ట్ర %డ% జిల్లా స్థాయిలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అధికారుల సమన్వయంతో ప్రతి కార్యాచరణను అమలు చేయించాల్సిందిగా సూచించారు.

**సారాంశం**

ప్రతి శాఖ, జిల్లా కలెక్టర్లు స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## భూ వాస్తవాల విస్మరణే ప్రమాదానికి కారణం

**శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ సొరంగ కాలువ (ఎస్ఎల్బీసీ) నిర్మాణం పూర్తయితే... దేవరకొండ, నకిరేకల్, నల్లగొండ, నార్కెట్‌పల్లి మండలా ల్లోని 4 లక్షల ఎకరాలకు సాగునీరొ స్తుంది. 500కు పైగా ఫ్లోరోసిస్ పీడిత గ్రామాలకు తాగునీరు వస్తుంది.అందుకే ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టును చేపట్టాయి. అయితే గత నాలుగేళ్లకు పైగా ఎస్ఎల్బీసీ సొరంగంలో రూఫ్ (పై స్లాబ్) నుండి భారీ నీటి జలలు (ఊటలు) వస్తున్నాయి. ఈ జల ప్రవా హాన్ని శాస్త్రీయంగా అరికట్టడంలో జరిగిన తీవ్రమైన వైఫ ల్యమే ఈ ఘోర విపత్తుకు కారణం.**

ప్రమాదాన్ని అంచనా వేయడంలో రాబిన్‌సన్, జేపీకంపెనీలుబీ తెలంగాణ నీటిపారుదల శాఖ విఫల మయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ గత పదేళ్ల పాలనలో 11 కిలోమీటర్లు దాటి సొరంగం తవ్వలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సొరంగ నిర్మాణం కోసం భారీ ఎత్తున వేల కోట్ల రూపాయల నిధులు ఇచ్చింది. కానీ పొంచి ఉన్న భారీ విపత్తును గుర్తించడంలో విఫలమైంది. సొరంగం పైకప్పు నిమిషానికి 5 నుండి 8 వేల లీటర్ల నీటినీ, బురదనూ కుమ్మరిస్తోంది. ప్రభుత్వానికి నీటి ఊటను శాశ్వతంగా పరిష్కరించే ఆలోచనే లేదు.

ప్రకృతి నియమాలను అర్థం చేసుకోని, ప్రకృతి నియమాలకు అనుగుణంగా నిర్మించని నిర్మాణాలు ఎంత గొప్పవైనా... ప్రకృతి వాటిని ధ్వంసం చేస్తుంది. ఇందుకు ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం ఒక తాజా ఉదాహరణ మాత్రమే. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసినందునే, అన్నారం%-% సుందిళ్ళ బ్యారేజీలలో భారీ లీకేజీ, సీపేజీలు కొనసాగుతున్నాయి. ప్రకృతి నియ మాలను అర్థం చేసుకొని నిర్మించిన నిర్మాణాలనే ప్రకృతి పరిరక్షిస్తుంది. తద్విరుద్ధమైన ఎంతటి అధునాతన నిర్మాణా న్నైనా ప్రకృతి ధ్వంసం చేస్తుంది. కాళేశ్వరం (మేడిగడ్డ) నిర్మించిన నాలుగేళ్లకే అది ఐదు అడుగుల మేర భూగర్భంలోకి ఎందుకు కుంగిపోయింది? ఎందుకు నిట్ట నిలువునా మూడున్నర అడుగుల వెడల్పుతో చెక్కలై, పునాది నుండి చీలిపోయింది? ఏడో బ్లాక్‌లోని 11 గేట్లు కూల్చి మళ్లీ నిర్మించాలని, ఇటీవలే విడుదలైన ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక

ఎందుకు పేర్కొంది? బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల పునాదుల్లోంచి సిమెంట్, కెమికల్ గ్రౌటింగ్ చేసినా... భారీనీటి లీకేజీ, సీపేజీ ఎందుకు ఆగకుండా జరుగుతోంది? 14 పంపుల్లో సగం పంపులుఎందుకు బద్దలైపోయాయి? డైమండ్ డ్రిల్లింగ్‌తో, నియ మానుసారం భూగర్భ మట్టి పరీక్షలు ఎందుకు జరుపలేదు? బలహీన ఇసుక పునాదుల పైన బ్యారేజీలు ఎందుకు నిర్మించారు? డిజైన్, ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణలకు చెందిన ఏ ప్రకృతి నియమాన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించు కోలేదు. 'కేసీఆర్ మమ్మల్ని డమ్మీలు చేశార'ని ఇంజనీర్లు ముక్తకంఠంతో పీసీ ఘోష్ కమిషన్ ముందు సాక్ష్యమి చ్చారు. కాళేశ్వరం బ్యారేజీల విపత్తు తలెత్తిందే అందువల్ల.

ఏపీలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 2027 లోపు పూర్తి చేయాలని చంద్రబాబు ప్రభుత్వం ఇంజినీర్లకు డెడ్ లైన్ విధించింది. ఎస్ఎల్బీసీ, కాళేశ్వరం (మేడిగడ్డ) విపత్తులతో పోలవరం ప్రాజెక్టుకూ సారూప్యముంది. పోలవరంలో డెడ్ లైన్ల పేరుతో బడా రాజకీయ పెద్దల జోక్యం ఎక్కువైంది. నేటి విపత్తులకు కారణమైన కాళేశ్వరం, ఎస్ఎల్ బీసీలో ఏ తప్పులైతే చేశారో, పోలవరం స్పిల్‌వే (గేట్ల అడుగు భాగం) పునాది నిర్మాణంలో అవే తప్పులు %ఎల%ాత చంద్ర బాబు ప్రభుత్వ హయాంలో జరిగాయి. అప్పట్లో ప్రతి సోమవారం పోలవరం అంటూ మీడియా ఎదుటహంగామా చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికీ, స్థిరత్వానికీ తగిన సమయం ఇవ్వడం కన్నా ఈ హడావిడే ఎక్కువ. ఫలితంగా భారీ వరద తాకిడికి, భూగర్భంలో 460 కోట్లతో నిర్మించిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది.

ఎస్ఎల్బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగంగా ఎందుకు మారింది? దేశంలో నిర్మించిన ఇతర రైల్వే, రోడ్డు తదితర సొరంగాలకు దీనికి మధ్య ఎలాంటి సారూప్యతలూఎందుకు లేవు? సొరంగంపై నుండి నాలుగేళ్లకు పైగా నీరు, బురద రావడం అతి సంక్లిష్టమైన వ్యవహారం. టీబీఎం తవ్వడం ప్రారంభించగానే, అప్పటికే నాలుగేళ్లుగా నిట్ట నిలువుగా కుమ్మరిస్తున్న భారీ నీటి ఊటతో షియర్ జోన్ భూ భౌగోళిక స్థితి... భారీ విపత్తుగా మారింది. అక్కడి మట్టి అంతా పూర్తిగా నీటిని నింపుకొని తేమగా మారి పెను విపత్తుకు దారితీసింది. ఏ చిన్న ఒత్తిడితో కూడిన కదలిక జరిగినా కుప్ప కూలడానికి సిద్ధమైంది. టీబీఎం మిషన్ పని ప్రారంభించడంతో, నీటి తాకిడికి గురవుతున్న ప్రాంతం భారీ కదలికలకు గురైంది. ఇది సొరంగం పైకప్పు కుప్పకూలడానికి తక్షణ ప్రేరకంగా పని చేసింది. 'టన్నెల్ సీస్మిక్ ప్రొడ క్షన్ సిస్టమ్'తో రాబోయే భారీ విపత్తులను గుర్తించడంలో విఫలమవ్వడం విపత్తుకు మరొక కారణం.

నీటి ప్రవాహ తాకిడికి, నాలుగు వందల టన్నుల బరువున్న టన్నెల్ బోరింగ్ మిషన్ 80 మీటర్ల దూరం కొట్టుకుపోయింది. విపత్తు జరిగి పది రోజులైనా నీటి నిల్వను, ఊటను, బురదను అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. సొరంగం పైనుంచి కుమ్మరిస్తున్న ఊట నీరు, మరిన్ని భారీ విపత్తు లకు నెలవుగా మారింది. ఇది రెస్క్యూ బృందాల సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. కుప్పకూలిన పైకప్పు భూభౌతిక స్థితి... షియర్ జోన్ స్వభావానికి చెందినది. ఈ ప్రాంతంలోని భూమి భారీ నీటిని తనలో నిక్షిప్తం చేసుకుంటుంది. నీటి జలల ప్రవాహానికి ఇక్కడి మట్టి అత్యంత అనువుగా ఉంటుంది. సొరంగం కుప్పకూలిన ప్రాంతానికి ఎగువన ఉన్న భూమి ఉపరితలానికి, ఒక నిర్దిష్ట చదరపు ప్రాంతపు రిడ్జిని కలిగి ఉంటుంది. ఆ పరివాహక ప్రాంతంలో కురిసిన వర్షపు తీవ్రత బట్టి షియర్ జోన్‌లోకి చేరుకునే నీటి పరిమాణంలో హెచ్చు తగ్గులు ఆధారపడి ఉంటాయి. ఈ ప్రాంతంలోని మట్టి... వదులుగా, ఖాళీలు, సందులను కలిగి ఉంటుంది. మొత్తం మీద ఇక్కడి మట్టి తన గుండా వర్షపు తీవ్రతను బట్టి నీరు ప్రవహించడానికి అనువుగా ఉంటుంది. ఫిబ్రవరి చివర %-% మార్చి మొదటి వారం మధ్య... కుప్పకూలిన సొరంగ మార్గంపై నుండి నిమిషానికి 5 వేల నుండి 8 వేల లీటర్ల నీరు సొరంగంలోకి ప్రవహిస్తూ ఉంది. ఆ నీరే సొరంగంలో వివిధ ప్రాంతాల్లో 1.5 అడుగుల నుండి 2.5 అడుగుల లోతు వరకూ ఉంది. జూలై నుంచి అక్టోబర్ వరకూ భారీ వర్షాలు కురుస్తాయి. అప్పుడు నిమిషానికి సొరంగంలోకి 20 వేల నుండి లక్ష 50 వేల లీటర్ల వరకూ నీరు చేరవచ్చు. ఆ పైన భారీ నీరు నిట్ట నిలువునా సొరంగంలోకి జలపాతంలో దూకవచ్చు. ఇంత భారీ జల ప్రవాహాన్ని తెలంగాణ నీటిపారుదల శాఖ ఎలా అరికడు తుంది? వందల మీటర్ల ఎత్తు నుండి భూగర్భం గుండా మహాశక్తితో సొరంగం పైకప్పుపై విరుచుకుపడే జలపాత మది. ఇక, ఎస్ఎల్బీసీలో ఉత్తర భారతానికి చెందిన చౌక వలస కూలీలతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. ఇప్పుడు ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మందికీ తెలంగాణ ప్రభుత్వం 2%-%3 కోట్ల రూపాయల వరకూ పరిహారం ఇవ్వాలి. టీబీఎంతో సొరంగం తవ్వే ఉత్తర భారత కార్మి కులను... కాంట్రాక్టర్లు, కంపెనీలు కడు హీనంగా చూస్తున్నా యని అక్కడ పనిచేస్తున్న వారి ఆవేదన వెల్లడించింది. ప్రాణ హాని ఉన్న ఈ పనికి రోజుకు 800 రూపాయల కూలీ మాత్రమే ఇస్తున్నారు. వారికి ఎలాంటి ప్రమాద బీమాలు లేవు. రక్షణలూ, చట్టబద్ధమైన పరిహారాలూ లేవు. అనేక మంది కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. ఇది అడ్డూ అదుపూ లేని దోపిడీ. అతి దుర్మార్గం. తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టబద్ధమైన హక్కులన్నీ వారికి కల్పించాలి.

### రేపు ఆరంభ పోర్టల్‌ను

# ప్రారభించనున్న పవన్ కళ్యాణ్

**అమరావతి మార్చి 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ పన్నుల వసూళ్లపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇది పంచాయతీ పన్నుల వసూళ్లలో పారదర్శకతను పెంచడం, అవకాసం సులభతను అందించడం మరియు ప్రభుత్వానికి నిధులను పూర్తిగా చేరవేసే క్రమం. ఇప్పటికే పంచాయతీ పన్నులు కట్టించుకునే ప్రక్రియ అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నది. పన్నుల వసూళ్లు సరిగ్గా పూర్తి కావడం లేదు, వాటి మార్గం కూడా సులభంగా ఉండడం లేదు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు స్వర్ణ పంచాయత్ పేరుతో ఒక కొత్త ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

**రేపు ఆరంభ పోర్టల్ ను ప్రారభించనున్నపవన్ కళ్యాణ్**

**స్వర్ణ పంచాయత్ %-% కొత్త ఆన్ లైన్ పోర్టల్**

ఇప్పుడు నుండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పంచాయతీల ద్వారా వసూలయ్యే పన్నులన్నీ ఈ పోర్టల్ ద్వారా చెల్లించవచ్చు. ఈ స్వర్ణ పంచాయత్ పోర్టల్ ప్రారంభం సందర్భంగా, డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ రేపు ఈ సేవలను ప్రారంభించనున్నారు. దీని ద్వారా, పంచాయతీ పన్నుల చెల్లింపులు సులభంగా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించబడతాయి.

**స్వర్ణ పంచాయత్ పోర్టల్ ద్వారా ప్రయోజనాలు**

పన్నుల చెల్లింపుల సులభత: గ్రామ పంచాయతీల వసూళ్లను ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ ద్వారా సులభంగా చెల్లించవచ్చు. ప్రత్యేకంగా ఏదైనా పంచాయతీ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు.

**పారదర్శకత:** ఇది పన్నుల వసూళ్ల పై పూర్తి సమాచారం అందించడానికి, అవగాహన పెరిగేందుకు దోహదం చేస్తుంది. ప్రభుత్వానికి పన్నుల వసూళ్ల గురించి పూర్తి జ్ఞానం ఉంటుంది. స్థానిక సిబ్బంది నిర్లక్ష్యం: గతంలో స్థానిక సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పన్నుల వసూళ్లలో వివిధ ఇబ్బందులు ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ పోర్టల్ ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది.

**పర్యవేక్షణ:** పన్నుల వసూళ్ల పై నిఘా ఉంచడం మరింత సులభం అవుతుంది. దీంతో, ప్రభుత్వ అధికారులు స్థానిక స్థాయిలో వేళ్లు పడకుండా పన్నుల వసూళ్లను పర్యవేక్షించవచ్చు.

స్వర్ణ పంచాయత్ ప్రాముఖ్యత

ఇది కేవలం పన్నుల వసూళ్లను మాత్రమే సులభం చేయడమే కాకుండా, గ్రామ పంచాయతీలను మరింత సమర్థవంతంగా పనిచేయడాన్ని కూడా ఉద్దేశిస్తుంది. ఇది గ్రామస్థాయిలో ఉన్న ప్రతి పౌరుని పన్నుల చెల్లింపుల ప్రక్రియకు ఆధునిక, సాంకేతిక పరిష్కారాన్ని అందించనుంది.

**ఆన్ లైన్ పన్నుల వసూళ్ల గురించి**

ప్రస్తుతం, గ్రామ పంచాయతీల్లో వివిధ రకాల పన్నులు వసూలు చేయబడుతున్నాయి. వాటిలో ప్రాపర్టీ టాక్స్, పర్యాటక పన్నులు, వ్యాపార పన్నులు మొదలైనవి ఉన్నాయి. ఈ పన్నులను స్థానిక పంచాయతీ కార్యాలయాలు కలెక్ట్ చేస్తున్నాయి. అయితే, గతంలో పన్నుల వసూళ్లపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో, కొన్ని పన్నులు ప్రభుత్వానికి చేరకపోయాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు స్వర్ణ పంచాయత్ ఆన్ లైన్ పోర్టల్ ఒక సమర్థవంతమైన పరిష్కారం అవుతుంది.

**ఈ పోర్టల్ ప్రారంభం %-% కీలక నిర్ణయం**

ప్రస్తుతం పంచాయతీల వసూళ్లపై ప్రభుత్వం ఉన్న శక్తిని పెంచడానికి, అదే సమయంలో పన్నుల చెల్లింపుల ప్రక్రియను మరింత సులభంగా, పారదర్శకంగా మార్చడంలో ఈ పోర్టల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది నిత్యవసరమైన ప్రభుత్వ సేవలను ఒకే చోట అందించే విధంగా కూడా పనిచేస్తుంది.

**ప్రభుత్వ భవిష్యత్తు లక్ష్యం**

స్వర్ణ పంచాయత్ పోర్టల్ ద్వారా, పన్నుల వసూళ్లను డిజిటల్ మార్గంలో, టెక్నాలజీ ఆధారంగా నిర్వహించడం, గ్రామస్థాయి నిధుల నిర్వహణలో మెరుగుదల తీసుకురావడం అనేది ప్రభుత్వ లక్ష్యం. ఇది ప్రభుత్వ ఆర్థిక నిర్వహణకు కూడా దోహదపడుతుంది. కనుక, ఇకపై గ్రామ పంచాయతీ పన్నుల చెల్లింపులు మరింత సులభం, పారదర్శకంగా మారనున్నాయి.

# విలువలతో కూడిన రచనలు భావితరాలకు అవసరం

సంవత్సరాలుగా తెలుసు. అయితే అయన మనసులో ఇంత ఉందని తెలియదు. పుస్తకం తెలుగులో రాయడం నాకు ఆనందంగా ఉంది. ఈ పుస్తకం పిల్లలకు అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నాను. ఇంత మంచి పుస్తకం రాసిన ఆయనకు అభినందనలు తెలుపుతున్నాను. ప్రపంచ చరిత్ర పుస్తకం రాయడం అంత సులభమైనది కాదు, కానీ ఇంత సరళంగా, సులభతరంగా రాయడం గొప్ప విషయం. చరిత్ర ద్వారానే మానవాళి తీరు తెలుసుకో గలుగుతాం. నందమూరి తారక రామారావు చరిత్ర రాయడం కూడా అంత సులభమైనది కాదు. నేను పెద్ద పెద్ద పుస్తకాలు చదవలేదు. కానీ మానవాళి జీవితాలను చదివాను. దేశంలో 520జిల్లాలు తిరిగాను. అందువల్ల కొంత అనుభవం వచ్చింది. నేను వీధి బడిలో చదివాను. వెంకటేశ్వరరావు కు చిన్నసలహా చరిత్రలో దేశంలోని అనేక అంశాలు బయటకు తెలియాల్సినవి ఉన్నాయి. వాటిపై వెంకటేశ్వరరావు మరొక పుస్తకం రాయాలి." "బ్రిటిష్ వారు భారత చరిత్రను వక్రీకరించి రాశారు. వాస్తవం ప్రస్ఫుటించేలా రాయాలని సలహా ఇచ్చాను. మన వద్ద అంకెలు వ్యవస్థ ఉండేది. అది అరబ్బులు నేర్చుకున్నారు. దేశ విభజన కారణంగా మనం చాలా చరిత్రను కోల్పోయాం. తక్షశిలలాంటివి మనం కోల్పోయాం. మరుగునపడ్డ అనేక అంశాలు వెలుగులోకి తీసుకుని రావాల్సి ఉంది. మన చరిత్ర మన ఆనవాలు మన సంస్కృతిని వెలికి తీసి పుస్తకం రూపంలో రాయాలి. చరిత్ర జరిగినది జరిగినట్టు వాస్తవం రాయాలి. సొంత అభిప్రాయం ఉండకూడదు. ప్రపంచంమంతా కుదుపులకు లోనవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో మనదేశానికి అవసరమైన రీతిలో మంచి విధానంలో బాధ్యతలు నిర్వర్తించారు. నిర్మలా సీతారామన్ కు అభినందనలు. చంద్రబాబు ఆలోచనలు బాగుంటాయి. అభివృద్ధి కాముకుడు. మంచి ఆలోచన ఉన్నవారు అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు."

**ప్రపంచ దేశాలు తిరిగి వాస్తవాలను పొందుపరిచానుశొ**

రచయిత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుస్తకం ప్రారంభోత్సవానికి ఇంత మంది పెద్దలను పిలుస్తున్నాను. "ఒక రాజకీయ నాయకుడు ఎమ్మెల్యే అయిన వ్యక్తి పుస్తకం రాస్తే విలువ ఉంటుందా అని అనుకున్నాను. ఈ పుస్తకం చదివిన వారు బాగుంది అని చెప్పారు. చాట్ జిపిటిలో పుస్తకం మొత్తం అప్ లోడ్ చేస్తే.. చాట్ జీపీటీ వరల్డ్ ఫేమస్ రచయితలతో నేను రాసిన పుస్తకం ముందు కూర్చో గలిగింది. ఎందుకు అని చూస్తే, సమగ్రంగా ఉంది, కాంపిటేటివ్ విద్యార్థులకు ఉపయుక్తం అని తెలిసింది. నెహ్రూ, ఆర్నాల్డ్ లాంటి రచయితలతో పోల్చడం నాకు ఒకింత ఆనందం, సిగ్గు కూడా వేసింది. ప్రపంచ దేశాలు తిరిగాను. ఆయా దేశాల్లో స్ఫూర్తి ఇచ్చిన వారి గురించి ఐదు పేజీలు కేటాయించాను. అలాగే ఆయా దేశాలను నష్టపరిచే వారి గురించి కూడా రాశాను" అని రచయిత తెలిపారు.

**33 ఏళ్ల అనుభవానికి నిదర్శనంశొ% ప్రపంచ చరిత్ర పుస్తకం**

పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ "33 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎక్కడా వేలెత్తి చూపలేని వ్యక్తి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరావు. ఇంత అద్భుతమైన కార్యక్రమంలో నాకు జవాబు రాని ప్రశ్న ఏమిటంటే.. ఇందులో నా పాత్ర ఏమిటి? నేను మొట్టమొదటి సారి పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్న సమయంలో తనకు జరిగిన అనుభవం చెబుతూ.. అందరూ అన్నీ చెప్పారు." నేను చెప్పడానికి ఏమీ లేదు అని ఛలోక్తి ద్వారా వివరించారు. చరిత్ర విషయంకొస్తే.. గణితంకు ఇచ్చే ప్రాధాన్యత మనం చరిత్రకు ఇవ్వం. కానీ చరిత్రకు మనం అధిక ప్రాదాన్యత ఇవ్వాలి. జరిగిపోయిన అంశాలు గుర్తు చేసుకుని తప్పిదాలను అధిగమించి, అవగాహన చేసుకొని చరిత్రలో ఉండాలి. ఇంటి పెద్దను గౌరవిస్తాం, గ్రామంలో గ్రామ పెద్దలను గౌరవిస్తూ.. చరిత్రలో ఉన్నబాధ్యత కలిగిన వ్యక్తికి గౌరవం ఇవ్వాలి. ప్రపంచ చరిత్ర అంటే చాలా వాల్యూమ్ లు ఉంటాయి. ఈ పుస్తకంలో సమగ్రంగా.. సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో ఉంది. మన భావితరాలకు ఉపయోగ పడే పుస్తకం అవుతుంది." అని అన్నారు. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ మాట్లాడుతూ.. రచయిత దగ్గుపాటి వెంకటేశ్వరరావు లాంటి గొప్ప వ్యక్తి రాసిని పుస్తకం ప్రారంభ మహోత్సవం మా క్యాంపస్ లో జరగటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి రచనలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ప్రజా ప్రతినిధులు, జేసీ కె. మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ ప్రభుత్వం..

# వాట్సాప్ ద్వారా మరిన్ని సేవలు

ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. " మన మిత్ర " సేవల వాట్సాప్ నెంబర్ 95523 00009. ఈ నెంబర్ హాయ్ అని మెసెజ్ చేస్తే ఈ సర్వీస్ ఉపయోగించుకోవడం ఎంత సులువో అర్థమైపోతుంది.

**సేవ్ చేసుకోని వాళ్లు కూడా సేవలు పొంద వచ్చు**

ఈ వాట్సాప్ సేవలు పొందాలంటే ముందుగా 9552300009 నెంబర్‌ను సేవ్ చేసి పెట్టుకోవాలి. తర్వాత నెంబర్‌కు వాట్సాప్ నుంచి హాయ్ అని మెసెజ్ చేస్తే రిప్లై వస్తుంది. దాని ఆధారంగా మీకు కావాల్సిన సేవలు పొందవచ్చు. సేవ్ చేసుకోని వాళ్లు కూడా సేవలు పొంద వచ్చు. వాట్సాప్‌లో నెంబర్ సెర్చ్ దగ్గర మీ నెంబర్ టైప్ చేయండి. తర్వాత మీ నెంబర్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే మీకు మీరే మెసేజ్ పంపించుకోవచ్చు. అలా మీకు మీరే నెంబర్ పంపించుకుంటే దానిపై క్లిక్ చేస్తే మూడు ఆప్షన్స్ కనిపిస్తాయి. చాట్ విత్ 9552300009 అని వాయిస్ కాల్ విత్ 9552300009 అని యాడ్ కాంటాక్ట్ అని కూడా వస్తుంది.

### టాప్-5 నగరాల్లో ఒకటిగా..

# అమరావతి అభివృద్ధి!

భారం పడకూడదనే ఉద్దేశంతో పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం దీనికి ఒక చక్కడి పరిష్కారంతో ముందుకొచ్చింది. కేవలం రూ.64 వేల కోట్లతో రాజధాని అమరావతి నగర నిర్మాణాన్ని పూర్తి చేయవచ్చని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రపంచశ్రేణి రాజధాని నగరంగా తీర్చిదిద్ది ప్రపంచంలోని టాప్-5 నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు.

**టాప్-5 నగరాల్లో ఒకటిగా అమరావతి అభివృద్ధి!**

**అంతర్జాతీయ, జాతీయ స్థాయి విద్యాసంస్థలు**

మ్నొత్తం అమరావతి కోసం సేకరించిన 5000 ఎకరాల్లో నిర్మాణం చేయనున్న ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రజల పన్నుల నుంచి వచ్చే సొమ్మును వినియోగించబోవటం లేదని అన్నారు. దీని వల్ల ప్రజలపై ఎలాంటి అదనపు పన్ను భారం ఉండబోదని నారాయణ వెల్లడించారు. అయితే ఈ 5,000 ఎకరాల భూమిలో 1,200 ఎకరాలు అంతర్జాతీయ, జాతీయ స్థాయి విద్యాసంస్థలు, పాఠశాలలు, పరిశ్రమల స్థాపనకు టాయించబడ్డాయి. అన్ని సదుపాయాలు కల్పించిన తరువాత మిగతా భూమిని మంచి ధరకు అమ్మి ఆ ఆదాయాన్ని రాజధాని నిర్మాణానికి తీసుకున్న అప్పులను తీర్చడానికి వినియోగించనున్నట్లు ఆయన చెప్పారు.

%ఎఖణజఉ,ాాణదీ% బ్యాంక్, ప్రపంచ బ్యాంక్ నుంచి నిధులు

సీఎం చంద్రబాబు నాయుడు తన అనుభవంతో ఆమరావతిని ఒక అద్భుతమైన నగరంగా రూపొల్పొడినట్లు నారాయణ చెప్పారు. ఆమరావతి రాజధాని నిర్మాణానికి రూ.64,000 కోట్ల అంగీకారం పొందగా.. ఇందులో రూ.50,000 కోట్ల టెండర్లు ఇప్పటికే పిలవబడ్డాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం %ఎఖణజఉ,ాాణదీ% బ్యాంక్, ప్రపంచ బ్యాంక్ నిధులు సమకూరుస్తున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో రాజధానికి రూ.6,000 కోట్లు కేటాయించబడ్డాయి.అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తానని సీఎం హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణంలో అంగీకరించిన నిధులపట్ల పారదర్శకతను పాటిస్తామని, ఎటువంటి మోసం జరగనీయబోమని నారాయణ అన్నారు. స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ప్రకారం క్రమాన్ని అనుసరిస్తున్నామన్నారు మంత్రి. ఈ విషయంలో గత ప్రభుత్వాలు చేసిన విధంగా నిధులను దారిపోగొట్టడం జరుగకుండా కాపాడుకుంటున్నట్లు తెలిపారు. రాజధాని నిర్మాణానికి సంబంధించి ప్రతిపక్షం చెప్పే మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
అమలాపురం
మార్చి 7,
శుక్రవారం 2025


# పాకిస్థాన్‌పై అమెరికా ట్రావెల్ బ్యాన్..?

**పాకిస్థాన్ : దేశీయంగా ఉద్యోగాల కోత, విదేశాలపై సుంకాల విధింపుతో దూకుడుగా వ్యవహరిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. పలు దేశాల నుంచి వచ్చే వారిపైనా నిషేధం విధించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం. భద్రతా కారణాల దృష్ట్యా ట్రంప్ యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకోనుందని, వచ్చే వారమే ఇది అమల్లోకి రానున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.**



డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడైన సమయంలోనూ కొన్ని ముస్లిం దేశాల పౌరులను అమెరికాలోకి అనుమతించడంపై నిషేధం విధించారు. అనేక పరిశీలన అనంతరం 2018లో అక్కడి సుప్రీం కోర్టు కూడా ఆ నిర్ణయాన్ని సమర్థించింది. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జో బైడెన్.. ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసింది.

అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అనేక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. ఇందులో అమెరికాలోకి ప్రవేశించే విదేశీయులను నుంచి జాతీయ భద్రతా ముప్పు పొంచి వుందా అన్న విషయాన్ని ముందే గుర్తించే కార్యనిర్వాహక ఆదేశంపైనా సంతకం చేశారు. దీని ప్రకారం, పాక్షికంగా లేదా పూర్తిగా ప్రయాణ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను రూపొందించి మార్చి 12లోగా సమర్పించాలని కేబినెట్ సభ్యులను ఆదేశించారు. ఇందులో భాగంగా పూర్తిగా నిషేధం కోసం సిఫార్సు చేసిన జాబితాలో అఫ్గానిస్థాన్ ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ జాబితాలో పాకిస్థాన్‌ను కూడా చేర్చనున్నట్లు సమాచారం.

అఫ్గాన్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు ఉన్న అమెరికా సేనల కోసం పని చేసిన స్థానికులపై తాలిబన్లు ప్రతీకారం తీర్చుకోనున్నారనే భయాలు స్థానికుల్లో నెలకొన్నాయి. ఈ క్రమంలో వేలాది మంది అఫ్గాన్ పౌరులు అమెరికాలో శరణార్థులు లేదా ప్రత్యేక వలసవాదుల కింద వీసా పొందారు. ఒకవేళ నిషేధం అమల్లోకి వస్తే వీరందరిపై తీవ్ర ప్రభావం చూపనుందని తెలుస్తోంది.

# యూఏఈలో మరో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష అమలు



**దుబాయ్: యూఏఈలో మరో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష అమలైంది. హత్య కేసులో కేరళకు చెందిన ఇద్దరికి మరణశిక్ష అమలు చేసినట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖకు యూఏఈ అధికారులు తాజాగా స్పష్టం చేశారు.కేరళ రాష్ట్రంలోని కన్నూర్ కు చెందిన మహ్మద్ రినాష్, పీవీ మురళీధరన్ లకు మరణశిక్ష అమలు చేసిన విషయాన్ని భారత విదేశాంగ శాఖ దృష్టికి తీసుకొచ్చారు.**

వివరాల్లోకి వెళితే.. ట్రావెల్ ఏజెన్సీ ఏఐ ఎయిన్ లో పని చేసిన రినాష్.. ఓ హత్య కేసులో ఇరుక్కున్నాడు. యూఏఈకి చెందిన ఓ వ్యక్తిని హత్య చేసిన నేరం కింద మరణశిక్ష అమలు చేయగా,. మురళీధరన్ అనే వ్యక్తి భారత్ కు చెందిన ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో మరణశిక్షను అమలు చేశారు.

వీరి హత్య కేసులో భాగంగా కావాల్సిన అన్ని న్యాయపరమైన ఏర్పాట్లు చేసినట్లు భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అయితే వారిపై ఉన్నవి హత్యానేరాలు కావడంతో మరణశిక్ష అమలు తప్పలేదని, వారి చివరి మజిలీలో భాగంగా కుటుంబ సభ్యుల్లో ఇద్దరి చొప్పున అక్కడికి వెళ్లేందుకు ఏర్పాటు చేసినట్లు విదేశాంగ అధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 28వ తేదీనే వీరికి మరణశిక్షను ఖరారు చేయగా, తాజాగా వారి శిక్షను అమలు చేశారు. ఇప్పటిరవకూభారత్ కు చెందిన 28 మంది యూఏఈలో మరణశిక్ష బారిన పడ్డారు. ఇటీవల మార్చి 3వ తేదీన ఒక మహిళకు కూడా మరణశిక్షను అమలు చేసిన సంగతి తెలిసిందే.

# భారత్‌పై సుంకాల మోత..

## ట్రంప్‌పై జైశంకర్ కీలక వ్యాఖ్యలు

**లండన్: భారత్ అధిక దిగుమతి సుంకాలను విధిస్తోందని, అందుకే ఏప్రిల్ 2 నుంచి ఆ దేశంపై భారీగా ప్రతీకార సుంకాలను అమలుచేయబోతున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనతో ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై సందిగ్ధత నెలకొన్నవేళ భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఆవశ్యకతపై పరస్పరం అంగీకారానికి వచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా ట్రంప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన శక్తిమంతమైన దేశాలకు సమాన అధికారాలు ఉండే విధానం దిశగా సాగుతున్నారని వ్యాఖ్యానించారు.**



లండన్‌లోని ఛాతమ్ హౌస్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 'ప్రపంచంలో భారతదేశ వృద్ధి.. పాత్ర' అనే అంశంపై జైశంకర్ ప్రసంగించారు. ఈసందర్భంగా సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ట్రంప్ పాలన, భారత్‌పై సుంకాలు తదితర అంశాలపై ఆయన అభిప్రాయాలు పంచుకున్నారు. "ప్రపంచంలోని శక్తిమంతమైన దేశాలన్నింటికి సమాన అధికారాలు ఉండాలనే విధానంలో ట్రంప్ పాలన సాగుతోంది. అది భారత ఆలోచనలకు సరిగ్గా సరిపోతుంది. క్వాడ్‌లో ప్రతి దేశం తమవంతు పాత్ర పోషిస్తోంది. అందులో ఫ్రీ రైడర్లు ఎవరూ లేరు" అని జైశంకర్ పేర్కొన్నారు. భారత్‌పై సుంకాల గురించి మట్లాడుతూ.. "వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ప్రస్తుతం వాషింగ్టన్ పర్యటనలో ఉన్నారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. అవి చాలా పారదర్శకంగా ఉన్నాయి. ఈ ఒప్పందం ఆవశ్యకతపై మేం పరస్పర అంగీకారానికి వచ్చాం" అని తెలిపారు.

### పాక్ ఆ భూమి తిరిగిస్తేనే..

ఈ సందర్భంగా కశ్మీర్ అంశంపై అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. "కశ్మీర్‌లో శాంతి పునరుద్ధరణ, ఆర్థిక పురోగతి, సామాజిక న్యాయం కోసం మేం చర్యలు చేపట్టాం. ఆర్టికల్ 370ని రద్దు చేశాం. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించాం. అయితే, పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించుకున్న కశ్మీర్ భూభాగాన్ని తిరిగి మాకు అప్పగించడం కోసం ఎదురుచూస్తున్నాం. అది జరిగితేనే కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది" అని విదేశాంగ మంత్రి పునరుద్ఘాటించారు.

భారత్-చైనా బంధం గురించి కూడా జైశంకర్ మాట్లాడారు. పొరుగుదేశంతో స్థిర సంబంధాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదే సమయంలో భారత ప్రయోజనాలకు గౌరవం లభించాలన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో అంతుపట్టని వ్యాధి..?

## ఒకే నెలలో 13 మరణాలు



**ఛత్తీస్‌గఢ్ :** గుర్తుతెలియని వ్యాధితో ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని ఓ గ్రామంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారంటూ వస్తోన్న వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. ఒక నెలలోనే ఆ మరణాలు సంభవించినట్లు వాటి సారాంశం. ఈ వార్త తెలియగానే వైద్యవిభాగం అప్రమత్తమైంది. ప్రభావిత గ్రామం ధనికోర్తాలో వైద్యసేవలు అందిస్తోంది. బాధితుల్లో ఛాతినొప్పి, విడవకుండా దగ్గు వంటి లక్షణాలు కనిపించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఆ గ్రామంలో దాదాపు ప్రతి ఇంటిలోని వ్యక్తులకు ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నట్లు వెల్లడించాయి. ఈ మిస్టరీ వ్యాధి వార్తలపై సుక్మా ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కపిల్ దేవ్ కశ్యప్ మీడియాతో మాట్లాడారు. కొద్దిరోజులుగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

"వారిలో ముగ్గురు వృద్ధాప్య సమస్యలతో చనిపోయారు. మిగతా ఇద్దరి మృతికి గల కారణాలను పరిశీలిస్తున్నాం" అని చెప్పారు. ఇప్పటివరకు గుర్తించిన దాని ప్రకారం.. వాతావరణంలో మార్పులు, మహువా పంట సేకరణ కారణాలు కావొచ్చని చెప్పారు. ఈ పంట సేకరణ నిమిత్తం గ్రామస్తులు రోజంతా అటవీ ప్రాంతంలోనే ఉంటారు. దాంతో వారు డీహైడ్రేషన్‌కు గురై, అనారోగ్యానికి పాలవుతున్నారని తెలిపారు.

# సైన్యం శిక్షణలో అపశ్రుతి?..

## సొంత పౌరులపైనే ద.కొ. బాంబులు



**సియోల్: దక్షిణ కొరియా సైన్యం శిక్షణలో అపశ్రుతి చోటు చేసుకుంది. సొంత పౌరులపైనే యుద్ధ విమానం బాంబులు జారవిడిచింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఆపై పొరపాటున ఈ దాడి జరిగినట్లు చెబుతూ సైన్యం పౌరులను క్షమాపణలు కోరింది.**

గురువారం ఉదయం పోచియాన్‌లో సైన్యం-వైమానిక దళం సంయుక్తంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించాయి. కేఎఫ్-16 విమానం నుంచి నిర్దేశించిన లక్ష్యంలో ఎంకే-82 బాంబులను జార విడచాల్సి ఉంది. అయితే నిర్దేశిత లక్ష్యంలో కాకుండా.. జనావాసాలపైకి విమానం దూసుకెళ్లింది. మొత్తం ఎనిమిది బాంబులు వేసింది. దీంతో పలువురికి గాయాలుకాగా.. చికిత్స కోసం వాళ్లను ఆస్పత్రికి తరలించారు. వీళ్లలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం జరిగిన ఘటనకు పశ్చాత్తాపం వ్యక్తం చేసిన సైన్యం.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. అలాగే బాధితులకు పరిహారం అందజేస్తామని, ఘటనపై దర్యాప్తు కోసం ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

ఇదిలా ఉంటే.. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు 40 కిలోమీటర్ల దూరంలో పోచియాన్ ఉంది. దీనికి సమీపంలోనే ఉత్తర కొరియా సరిహద్దు ఉంది. త్వరలో అమెరికా-ద.కొ. సైన్యాల సంయుక్త ప్రదర్శన జరగాల్సి ఉంది. అయితే ఇందుకోసం గురువారం నుంచి పోచియాన్‌లో ఇరు దేశాల సైన్యాలు ప్రాక్టీస్ చేస్తాయని ఆ దేశ రక్షణ శాఖ ప్రకటించింది కూడా.

# ఇదే మీకు చివరి అవకాశం.. హమాస్‌కు ట్రంప్ వార్నింగ్

**అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హమాస్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఆ సంస్థ చెరలో ఉన్న మిగిలిన బందీలను విడుదల చేయకుంటే గాజాను మరింత నాశనం చేస్తానని బెదిరించారు. ఈమేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా ఓ పోస్టు చేశారు.**



'మీ వద్ద బందీలుగా ఉన్న వారందరినీ వెంటనే విడుదల చేయాలి. మరణించిన వారి మృతదేహాలను తిరిగివ్వాలి. లేకుంటే తగిన ఫలితాన్ని అనుభవిస్తారు. అందుకు ఇజ్రాయెల్‌కు కావాల్సిన ప్రతిదాన్ని పంపుతాను. నేను చెప్పినట్లు చేయకపోతే హమాస్‌కు చెందిన ఒక్క వ్యక్తి కూడా సురక్షితంగా ఉండడు. మీ చెరలో బందీలుగా ఉండి ఇటీవల విడుదలైన వారిని నేను కలిశాను. ఇదే మీకు చివరి హెచ్చరిక. గాజా ప్రజల కోసం అందమైన భవిష్యత్తు వేచి చూస్తోంది. మీరు ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టండి' అని ట్రంప్ రాసుకొచ్చారు.

ట్రంప్ ఇప్పటికే అనేకసార్లు హమాస్‌కు హెచ్చరికలు చేశారు. బందీలను విడుదల చేయకుంటే అంతుచూస్తానంటూ పలుమార్లు బెదిరించారు. ఈక్రమంలో ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో గాజాలోని పరిస్థితులపై చర్చించారు. అనంతరం గాజాను స్వాధీనం చేసుకొని పునర్‌నిర్మిస్తామని ప్రకటించారు. ఇది అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పాలస్తీనియన్లు పశ్చిమాసియాలోని వేరే ఏదైనా ప్రాంతానికి వెళ్లి శాశ్వతంగా స్థిరపడాలని సూచించారు. ఈ ప్రతిపాదనలను సౌదీ, జోర్డాన్‌తో సహా మిత్రదేశాలన్నీ వ్యతిరేకించాయి.

ఇక, ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య ఇటీవల తొలిదశ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం కాస్త గత శనివారంతో ముగియడంతో దీన్ని పొడిగించాలని అమెరికా ప్రతిపాదించింది. అందులోభాగంగా హమాస్ తన చెరలో బందీలుగా ఉన్నవారిలో సగం మందిని విడుదల చేయాల్సిఉంటుందని టెల్‌అవీవ్ పేర్కొంది. దీనికి ఇజ్రాయెల్ అంగీకరించగా.. మిలిటెంట్ సంస్థ మాత్రం నిరాకరించింది. ఈక్రమంలోనే గాజాకు అందే మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ అడ్డుకుంది. ఈ చర్యలను పలు దేశాలు ఖండించాయి.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శుక్రవారం 07 మార్చి 2025

## ఆర్టీసీ అమలాపురం హెవీ డ్రైవింగ్ స్కూల్ పదవ బ్యాచ్ ప్రారంభం



అమలాపురం, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్థానిక ఏ.పీ.ఎస్.ఆర్టీ.సీ అమలాపురం డిపో లో నిర్వహించుచున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 10వ బ్యాచ్ గా 16 మంది అభ్యర్థులకు ది.06.03.2025 న గురు వారం నుండి 32 రోజులు హెవీ డ్రైవింగ్ పై శిక్షణా తరగతులు డిపో ఆవరణలో గల డ్రైవింగ్ స్కూల్ నందు ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు ప్రారంభించి డ్రైవర్ల యొక్క ఆవశ్యకతను వివరించి శిక్షణ కొరకు ఆర్టీసీని ఎంచుకున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కే.రవి కుమార్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, రవాణా శాఖ, అమలాపురం వారు ట్రైనీస్ ని ఉద్దేశించి ఆర్టీసీ వారి డ్రైవింగ్ శిక్షణా కళాశాల యొక్క ప్రాముఖ్యతను తెలియపరచి డ్రైవింగ్ నందు మెళుకవలు నేర్చుకొని, నైపుణ్యత పెంచుకోవలసినదిగా కోరారు. డిపో మేనేజర్ సి.హెచ్.ఎస్.ఎన్. మూర్తి ఆర్టీసీ శిక్షణ కళాశాలలో డ్రైవర్లకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు మెయింటెనెన్స్ విషయమై అవగాహన కల్పించడం జరుగుతుంది అని త్వరలో 11వ బ్యాచ్ శిక్షణ తరగతి ప్రారంభమౌతున్నదని, ఆసక్తి గల అభ్యర్థులు ఎండీ .రజాక్, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్,7382909588 ను సంప్రదించాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ప్రతిమా కుమారి అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్), శ్రీమతి జి .ఆర్.ఎల్.దేవి అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెరిగిపోతున్న రక్త పరీక్ష కేంద్రాలు

మలికిపురం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రక్త పరీక్షా కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని నిబంధనలకు తిలోదకాలిస్తున్నారని కొన్ని కేంద్రాలలో సరైన ప్రమాణాలతో ఫలితాలు ఇవ్వడం లేదని జిల్లా వినియోగదారుల సంక్షేమ సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస్ నగేష్ ఆరోపించారు.కొంతమంది స్థానిక వైద్యులతో ఒప్పందం కుదుర్చుకుంటున్నారని విమర్శించారు.వైద్యులు కమిషన్ లకు కక్కుర్తి పడి టెస్టలు వ్రాస్తున్నారని 60 శాతం వైద్యులకు చెల్లిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కొన్ని పరీక్ష కేంద్రాలలో ఎం ఎల్ టి,డి ఎం ఎల్ టి కోర్సులు చేసిన టెక్నీషియన్స్ స్థానే హర్వత లేని వారిచే పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయని వెంటనే సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని,రెన్యువల్ కానీ వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ట్రైనీ డిఎస్పి ప్రదీప్తి



అంబాజీపేట మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అంబాజీపేట ఎస్ఎన్ఎమ్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్ర%శీ% వద్ద బందోబస్తు ను ట్రైనింగ్ డిఎస్పి పి.ప్రదీప్తి గురువారం పరిశీలించారు. ఈ పరీక్షా కేంద్రంలో 285 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయవలసి ఉండగా 273 మంది పరీక్షలకు హాజరయ్యారు. 12 మంది విద్యార్థులు పరీక్షలకు గైరాజరైనట్లు ఎస్.ఎల్.రాధా మణి తెలిపారు. అనంతరం పుల్లేటికురు ఏవిఎస్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ప్రదీప్తి పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఎటువంటి వత్తిడి లకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ప్రదీప్తి సూచించారు. ఆమె వెంట పోలీసు సిబ్బంది ఎం.రామచంద్రరావు, ఫణి,వరలక్ష్మి,గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం,తొండవరం, నందంపూడి గ్రామాల మహిళా పోలీసులు బి.వరలక్ష్మి, సిహెచ్. ప్రశాంతి, పి.మాదురి, ఆర్.ఎన్.ఎల్.భవానీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భవన్ సందర్శించిన స్వామి

రాజోలు మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రాజోలు, మార్చి 6(గోదావరి విలేఖరి): ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం నాయకులు సత్తిరాజు స్వామి గురువారం నాడు మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన స్వామి టిడిపి అధిష్టానం సూచనల మేరకు పోటీ నుండి విరమించుకున్న సంగతి తెలిసిందే. ఆ వెంటనే టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో స్వామి టీడీపిలో చేరారు. టీడీపీలో చేరిన తరువాత తొలిసారిగా గురువారం నాడు స్వామి ఎన్టీఆర్ భవన్ ను సందర్శించారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మద్దతుగా తాను చేసిన ప్రచారం వివరాలను ఆయన పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు. పార్టీలో ఏ బాధ్యతలు అప్పగించినా సమర్ధవంతంగా పని చేస్తానని, టిడిపి పటిష్టతకు తన వంతు సేవలందిస్తానని స్వామి తెలిపారు.

## ఎమ్మెల్సీగా రాజశేఖర్ గెలుపు పట్ల మీ సేవ సంఘం హర్షం

కాట్రేనికోన మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ ఘన విజయం సాధించడం పట్ల రాష్ట్ర మీ సేవా సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. గురువారం మురమళ్ల లో రాష్ట్ర సంఘం నాయకులు ఐ. వి. నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశం విజేతగా నిలిచిన ఎమ్మెల్సీ రాజశేఖర్ కు అభినందనలు తెలిపారు. ఆది నుండి పేరాబత్తుల విజయానికి మీసేవ సభ్యులు మద్దతు తెలిపి విజయానికి కృషి చేశారని ఐ వి నారాయణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ దృష్టికి మీసేవ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్సీ కు మీసేవ సంఘ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో సంఘం నాయకులు బద్రి సాయి ప్రసాద్ , ఏనుగుల సుబ్రహ్మణ్యం,ఓలేటి సూర్యనారాయణ మూర్తి , ఎం రామకృష్ణ,ఆర్ వి కృష్ణారావు , కర్రి రామచంద్ర రెడ్డి , దుల్ల నారాయణ, రాజవర్ధనం కాదా వెంకటరమణ , రమేష్ , ఎం నాగేశ్వరావు,సూరిబాబు , ఎం రవీంద్రనాథ్, వీరన్న, భూపతి కృష్ణ , పరమేష్ , మానేపల్లి అప్పారావు , మల్లికార్జున,సత్తిబాబు రెడ్డి , కొవ్వాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే ఆత్మరక్షణ పెంచుకోవాలి

## కొత్తపేట ఎస్సై సురేంద్ర



కొత్తపేట, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్సై జి. సురేంద్ర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట భాష్యం స్కూల్ లో గురువారం ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎస్సై సురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి విద్యతో పాటు ఆత్మరక్షణ పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలను మెలకువలను వివరించారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థునుల ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు, ఛాంప్స్ ప్రిన్సిపాల్ ఎన్.రామజ్యోతి, కోచ్ జి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళా ప్రత్యేక బస్సుల ద్వారా రూ.30 లక్షల ఆదాయం : డిపిటిఓ శ్రీనివాస్



రావులపాలెం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కుంభమేళాకు ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడం ద్వారా రావులపాలెం డిపోకు రూ.30 లక్షల ఆదాయం వచ్చిందని జిల్లా ప్రజా రవాణా అధికారి ( ఏపీఎస్ ఆర్టీసీ డిపిటిఓ) ఎం.శ్రీనివాస్ తెలిపారు. రావులపాలెం డిపో పరిధిలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆదర్శ ఉద్యోగులను బుధవారం రావులపాలెం డిపో గ్యారేజీ వద్ద డిఎం జి.జి.వి.రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. కుంభమేళాకు 9 ప్రత్యేక బస్సులు నడిపి రూ.30 లక్షల ఆదాయం తేవడానికి కృషి చేసిన 14 మంది డ్రైవర్లను డిపిటిఓ సాలువాలు కప్పి సన్మానించారు. అలాగే అధిక ఆదాయం తీసుకొచ్చిన ముగ్గురు కండక్టర్లకు, కేఎంపిఎల్ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు డ్రైవర్లకు, గ్యారేజీలో ఆరుగురు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి నగదు పురస్కారాలు, ప్రశంస పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమే మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందని అన్నారు. అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో కృషి చేసి రావులపాలెం డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ అచ్యుతాంబ, అన్ని యూనియన్ నాయకులు సభ్యులు గ్యారేజీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## అలపాటికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు అయితాబత్తుల, గిడ్డి

అమలాపురం, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎమ్మెల్సీ గా అఖండ విజయాన్ని సాధించిన శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గుంటూరు లో ఆయన నివాసంలో కలిసి అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు, పీ గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు

# బీచ్ పనులు వేగవంతం చేయాలి

కాకినాడ, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కాకినాడ ఎన్టీఆర్ బీచ్ సుందరీకరణ పనులు నెల రోజుల్లో పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షామ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ రూరల్ సూర్యాపేటలోని ఎన్టీఆర్ బీచ్ లో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ పర్యాటక, కాకినాడ నగరపాలక సంస్థ, పంచాయతీ, కుడా తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలు, బీచ్ క్లీనింగ్, నూతనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యకలాపాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీచ్ ప్రదేశాలలో నిర్వహిస్తున్న క్లీనింగ్ పనులు సవ్యంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ఓ%ఉ%మ్ ఆపరేటర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీచ్ ప్రాంతానికి వచ్చే సందర్శకులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అనువుగా బీచ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ బీచ్ సుందరీకరణ, పరిసరాలు శుభ్రంగా ఉంచడం వంటి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులు మరింత దృష్టి సారించి నెల రోజుల్లో పనులను పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన తెలిపారు. కాకినాడ బీచ్ పార్క్ కు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్లాస్టిక్, తూటు, ఇతర పిచ్చిమొక్కలు తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ గా బీచ్ పార్క్ ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ కామేశ్వరరావు, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, ఏపీటీడీసీ ఏఈ వెంకటేష్, కుడా ఈఈ రామారావు, జిల్లా పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.





# నవోదయం 2.0 పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.

## సారా నిర్మూలనకు నవోదయం 2.0 ప్రారంభం

ఏలూరు, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సారాను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ డిసి బి. శ్రీలత తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నవోదయం(నాటుసారా నిర్మూలన) పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సారా రహితంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ధేశించిందన్నారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆపనులు మానుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా గొర్రెలు, ఆవులు పట్టించి ఇవ్వడం, దుకాణాలు, తదితర పనులతో ఉపాధిపొందేలా బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు సహకరించడం జరుగుతుందన్నారు. సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించేవారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్దారు వద్ద రూ. లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత ఏడాది పాటు బెయిల్ రాకుండా పిడి యాక్ట్ నమోదు అవుతుందన్నారు. ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చుని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. నాటుసారా తయారుచేసినా, విక్రయించినా చట్టరీత్యా నేరమన్నారు. 8 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ. 5 లక్షలు జరిమానా విధించబడుతుందన్నారు. సారాయి తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు విక్రయించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, జిల్లా మధ్య నిషేధ అబార్కి అధికారి ఏ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్




పాండురంగారావు, సిఐ లు రమేష్, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు శాఖలను సమన్వయం చేసేందుకు
# నోడల్ అధికారిని నియమించాలి : ఎమ్మెల్యే శ్రీనివాస్

రాజమహేంద్రవరం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి బాటలువేసే విధంగా మొదటిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు. పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధికి బడ్జెట్లో రూ.469 కోట్లు కేటాయించడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. పర్యాటక అభివృద్ధికి పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువ ఉంటుందన్నారు. ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయని చెప్పారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించడానికి సంబంధించిత శాఖలను సమన్వయం చేసేందుకు నోడల్ అధికారిని నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పర్యాటక, నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ తదితర శాఖల సమన్వయం చాలా అవసరమని దీని కోసం నోడల్ అధికారి ఉండాలని కోరారు. పుష్కరాలకు ఇప్పటి నుంచే శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. దీని కోసం రూ.15 వందల కోట్లు అవసరమని తాము ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి ఇచ్చామని తెలిపారు. పుష్కర ఘాట్ల అభివృద్ధికి ఇప్పటికే కేంద్రం రూ. 48 కోట్లు కేటాయించిందని తెలిపారు. అలాగే హేవలాక్ (పాత రైలు వంతెన) వంతెనను



టూరిజం డెస్టినేషన్ పాయింట్ కింద చేసుకున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజమండ్రి నుంచి పరిసర ప్రాంతాలకు టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, చిన్న తిరుపతి, అన్నవరం, పిఠాపురం, వాడపల్లి, అయినవిల్లి ఆలయాల పర్యటనకు భక్తులు వెళ్ళే అవకాశం కలిగిందని చెప్పారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక పర్యాటక అభివృద్ధిలో భాగంగా గోదావరి హేవలాక్ వంతెన సమీపంలో నదిలో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ఏర్పాటు చేశామని, దీనికి అవసరమైన విద్యుత్ సరఫరా జరగాలంటే గోదావరి నదిలో నుంచి కేబుల్ వేయాలని ఇరిగేషన్ అధికారులుచెబుతున్నారని, దానికి విద్యుత్ శాఖకు ఉన్న ఇబ్బందులను ఆ అధికారులు చెబుతున్నారని, ఫ్లోటింగ్ రెస్టరెంట్‌కు విద్యుత్ సరఫరా లేకపోవడంతో జనరేటర్ కోసం రోజుకు రూ. 20 వేలు ఖర్చు అవుతోందని నిర్వాహకులు చెబుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. పర్యాటకరంగ అభివృద్ధిలో భాగంగా మనం రమ్మంటే వాళ్ళు వచ్చి ఆ రెస్టారెంట్ ఏర్పాటు చేసినప్పుడు వారికి ప్రభుత్వం నుంచి సహకారం ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదికాకుండా రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ రోజున డ్రైడే వల్ల బయట మద్యం విక్రయాలు జరగలేదన్నారు. దీంతో రాత్రి పూట పుష్కర ఘాట్ సమీపంలోని గోదావరి బ్రిడ్జిలంక వద్దకు కొందరు మద్యం సేవించడానికి, జూదం, కోడిపందాలు ఆడేందుకు వెళ్ళారని, వారు తిరిగి వచ్చే సమయంలో బోటు బోల్తాపడి ఇద్దరు చనిపోయారని సభ దృష్టికి తీసుకు వెళ్ళారు. బ్రిడ్జిలంక వద్ద ప్రభుత్వ పరంగా పర్యాటక అభివృద్ధి త్వరితగతిన జరిగితే ఇలాంటి ప్రైవేటు పార్టీలకు వెళ్ళడం నిలిచి ప్రమాదాలు కూడా జరగవని ఆయన అన్నారు.

## మహిళా విద్యార్థులకు ఓపెన్ హౌస్



రాజమహేంద్రవరం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు నేపథ్యంలో మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా ఎస్పీ డి నరసింహ కిశోర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు అడిషనల్ యస్పి(అడ్మిన్) ఎన్‌బిఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం దాదాపు 300 మంది స్కూల్, కాలేజీ విద్యార్థులకు ఓపెన్ హౌస్‌ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఉండే రిసెప్షన్ సెంటర్, కమ్యూనికేషన్ విహెచ్‌ఎఫ్ సెట్, పోలీసు వారు ఉపయోగించే ఆయుధాలు, ఎల్‌హెచ్‌ఎంఎస్, బాడీ వార్న్ కెమెరాస్, డ్రోన్స్, డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ అవేర్నెస్ వీడియోలు, క్లూస్ టీం పరికరాల పని తీరు, పోలీసు శాఖకు సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్‌పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మంచి లక్ష్యంతో ఉన్నత స్థాయికు ఎదిగి, ప్రజలకు సేవలందించాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. స్వీయ రక్షణ మెళకువలు, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయ, సహకారాలు ఉంటాయని తెలియజేశారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు. మహిళా రక్షక్ వాట్సప్ నెంబర్: 9493206006, చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్: 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు

## స్వర్ణాంధ్ర రాంబాబుకి డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన అవార్డు




రాజమహేంద్రవరం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

: రాజమండ్రి కేంద్రంగా 27 సంవత్సరాలుగా వృద్ధులు, అనాధలు, నిరాశ్రయుల కోసం భోజనం, నివాస వసతి సౌకర్యాలు కల్పిస్తూ సామాజిక సేవలో ఆదర్శంగా నిలిచిన స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబుకు అంతర్జాతీయ ఇన్నర్ వీల్ క్లబ్ రాజమండ్రి డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన అవార్డును జిల్లా చైర్మన్ ఏ లక్ష్మీ శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. గురువారం ఉదయం స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్నర్ వీల్ క్లబ్ పూర్వపు జిల్లా చైర్మన్ పి లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ క్లబ్ రాజమండ్రి కార్యవర్గం రాంబాబును అవార్డుకి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా (విజయనగరానికి చెందిన) ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా చైర్మన్ ఏ లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నార్తులు వద్దకే అన్నదానం కార్యక్రమం ఐక్యరాజ్యసమితి సూచించిన అంతర్జాతీయ సేవా కార్యక్రమాల్లో అతి ముఖ్యమైనదని అన్నారు. నిరాశ్రయులు అవసరార్థుల కోసం నిత్యాన్నదానం అందిస్తున్న స్వర్ణాంధ్ర రాంబాబుకు అవార్డును అందజేయడం సముచితంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు రాంబాబును సత్కరించి అవార్డు, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఉచిత అన్నదాన సేవలకు సహకరిస్తున్న దాతలకు స్వర్ణాంధ్ర సిబ్బందికి భోజనం స్వీకరిస్తున్న లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన సేవలు ద్వారా ఆదర్శంగా నిలిచిన డొక్కా సీతమ్మ పేరు మీద అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. తనకు వచ్చిన అవార్డు స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమాల్లో భాగస్వాముల్కైన వారందరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా కోశాధికారి సౌందర్య, కార్యదర్శి తులసి లక్ష్మి, విశ్రాంత పశుసంవర్ధక వైద్య అధికారి మాటూరి రామకోటేశ్వరరావు, ఎస్‌వివి సత్యనారాయణ, (బాబు సార్), ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు, స్వర్ణాంధ్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్



ఏలూరు మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈనెల 8వ తేదీన జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి) మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. సునీల్ కుమార్ చెప్పారు. స్థానిక జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటుపై గురువారం పాత్రికేయుల సమావేశంలో తెలియజేసారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రాజీ కాదగిన కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే రాజ మార్గమన్నారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ కోసం జిల్లా కోర్ట్ లో 6 బెంచ్ లు ఏర్పాటుచేయటమైనదని, జిల్లాలోని అన్ని కోర్ట్ లలో కూడా 26 లోక్ అదాలత్ బెంచ్ లు ఏర్పాటుచేసి కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో పరిశీలన కోసం 4453 కేసులను గుర్తించడం జరిగిందని, వీటిలో 1815 క్రిమినల్ కేసులు, 2341 సివిల్ కేసులు, 297 ఎంవిఓపి కేసులు ఉన్నాయని, వీటిలో 3875 కేసులకు సంబంధించి నోటీసీలు కూడా జారీ చేశామన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో 2500 కేసుల పరిష్కారాన్ని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. వివిధ కారణాల వాళ్ళ కోర్ట్ కు రాలేనివారి కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కక్షీదారుల నుండి వివరాలు తీసుకుని, రాజీకి వారు సిద్ధపడితే కేసుల పరిష్కారం చేస్తామన్నారు. లోక్ అదాలత్ లలో కేసుల పరిష్కార విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన నిమిత్తం కక్షిదారులు, పోలీస్, రెవిన్యూ, ఎంఏసిటి కౌన్సెల్స్,భీమా కంపెనీల ప్రతినిధులు, న్యాయవాదులు, బ్యాంకర్స్, బి.ఎస్. ఎన్ .ఎల్.., చిట్ ఫండ్ కంపెనీల ప్రతినిధులు, కార్మిక శాఖ, మునిసిపల్ అధికారులతో 69 సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పోలీసు స్టేషన్లతో పాటు అన్ని ప్రముఖ ప్రదేశాలలో బ్యానర్ల ద్వారా జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారం నిమిత్తం 2795 ప్రీ లిటిగేషన్ కేసులను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ రాజీ మార్గం రాజమార్గమని, రాజీ కాదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకుని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలన్నారు.జిల్లా కోర్ట్ ఆవరణలోని జిల్లా న్యాయ సేవాసదన్ లో శాశ్వత లోక్ అదాలత్ ఏర్పాటుచేయడం జరిగిందని, కోర్ట్ ల పనిదినాలలో ఉదయం 10. 30 ని.ల నుండి సాయంత్రం 5 గంటలవరకు జరుగుతాయన్నారు. ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం.మాట్లాడుతూ కక్షీదారులు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 100 శాతం పన్నులు వసూలు చేయాలి
## రెవెన్యూ అధికారులకు కమిషన్ గార్గ్ ఆదేశం



రాజమహేంద్రవరం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నగరపాలక సంస్థ యొక్క ఆర్థిక పరిపుష్టి కొరకు ఆస్తిపన్నులు, నీటి చార్జీలు, షాపు అద్దెలు వసూలు వేగవంతం చేయాల్సి ఉందని, 2024-25 ఆర్థిక సంవత్సరము మార్చి 31 నాటికి ముగుస్తున్నందున పన్నుల వసూలు వేగవంతం చేయాలని రెవెన్యూ విభాగము అధికారులను నగరపాలక సంస్థ కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశించారు. బుధవారం రెవెన్యూ విభాగము అధికారులు, సిబ్బంది, సచివాలయ, పరిపాలనా కార్యదర్శులతో కమిషనర్ గార్డ్ సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ 100 శాతం పన్ను వసూల్లు లక్ష్యంగా రెవెన్యూ అధికారులు పనిచేయాలన్నారు. పన్ను చెల్లింపుదార్ల సౌకర్యార్ధము నగరపాలక సంస్థ కార్యాలయంలో వున్న ట్రెజరీ కౌంటరుకు అదనముగా నగరంలో 8 చోట్ల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసామని తెలిపారు. అందులో ఇండ్ల యజమానులు తమ పన్నులను చెల్లించవచ్చునని తెలియచేసారు. రెవెన్యూ విభాగంలోని గుమస్తాలను కౌంటర్లలో పన్నులు వసూలు చేయటానికి నియమిస్తూన్నామన్నారు. దానితో నగరంలో ప్రజలకు పన్ను చెల్లింపుపై అవగాహన కల్పించడానికి మైకు ద్వారా అనౌన్స్మెంటు చేయిస్తున్నామని తెలియచేసారు. దానితో పాటుగా పన్నులు వసూలు తక్కువగా ఉన్న సచివాలయాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, వారు ప్రతి ఇంటి యజమానిని కలిసి పన్ను వసూలు చేస్తారని అన్నారు. పన్ను చెల్లించని యిండ్ల యొక్క అత్యవసర సర్వీసులను నిలిపివేస్తామని హెచ్చరించారు. నీటి చార్జీల వసూలుకు ఎమినిటీస్ కార్యదర్శులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. ఖాళీస్థలముల యొక్క యజమానులను గుర్తించుటకు బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని, అలా బోర్డులను ఏర్పాటు చేయటం ద్వారా 106 ఖాళీస్థలములకు పన్ను విధించి ఒక కోటి ఇరవై మూడు లక్షల రూపాయిలు వసూలు చేసామని, మరిన్ని ఖాళీస్థలములను గుర్తించుటకు సిబ్బందికి దిశానిర్దేశము చేయడం జరిగిందన్నారు. ఖాళీస్థలములు కలిగియున్న యజమానులు పన్నులు వేయించుకొనుటకు ముందుకు రావాలని, ఇప్పటికే ఖాళీస్థలము పన్నులు విధించబడిన స్థల యజమానులు తమ ఖాళీస్థలముల యొక్క పన్నులు చెల్లించాలని కోరారు. అపార్టుమెంట్లు, షాపింగ్ మాల్స్ నిర్మాణము చేస్తున్న వారు వారికి విధించిన ఖాళీస్థలము పన్ను చెల్లించనిచో నిర్మాణములు నిలుపుదల చేయటానికి వెనుకాడబోమని హెచ్చరించారు. షాపు అద్దెల యొక్క వసూలుపై సమీక్షిస్తూ అద్దెలు చెల్లించని షాపులు వెంటనే సీజ్ చేయాలని, ఇప్పటికే సీజ్ చేసిన షాపులను వేలము వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనరు ఎస్ వెంకట రమణ, రెవెన్యూ అధికారి-2 సిహెచ్ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొనిన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలదే హవా
### డాక్టర్ కోమలి, వెలుగు కుమారి, పుష్పాంజలి

రాజమహేంద్రవరం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



: నేటి ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు తమ హవా కొనసాగిస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక కటారి నగర్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కటారి నగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఈ కార్యక్రమంలో సెంట్రల్ జైలు మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ పి కోమలి, కటారి నగర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ జి పుష్పాంజలి, మాజీ కార్పొరేటర్ కప్పల వెలుగు కుమారి, టీచర్ వివిఎస్ రాధాకుమారిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపు చేసుకోవాలని మన పొదుపే మన అభివృద్ధికి నాంది అని అన్నారు. నేటి సమాజానికి అనుగుణంగా మనం మార్పు చెందాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలదే హవా అని అన్నారు. మహిళల హార్దిక అభివృద్ధికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ.. ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం 'జయహో... జనయిత్రీ' స్త్రీ శక్తికి సాటేది అంటూ నినదించారు. అనంతరం ఎస్ బి ఐ మహిళ సిబ్బంది, ఆర్ పి లు, సిఓలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కోకో రైతుల సమస్యలపై సానుకూలంగా
# స్పందించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కి ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు, కోకో రైతులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని రైతులు వద్ద ఉన్న కోకో గింజలను అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కిలోకు రూ. 900 ధర ఇచ్చి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇటీవల ఎరువులు ధరలు, కూలీ ఖర్చులు పెరిగాయన్నారు. కోకో గింజలు కొనుగోలు సమస్యపై ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకుని కోకో రైతులకు న్యాయం చేయకపోతే కంపెనీల మోసాలకు గురై పెద్ద ఎత్తున నష్టపోయి అప్పుల పాలై ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కోకో రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రైతులతో కొద్దిసేపు చర్చలు జరిపి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన శాఖ కమిషనర్, ప్రభుత్వం దృష్టికి కోకో రైతుల సమస్యలు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కోకో గింజలు కొనుగోలు కంపెనీలతో వెంటనే సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కోకో గింజలు కొనుగోలు సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని చెప్పారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కె.వె ట్రిసెల్వి కు కోకో రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం, కొబ్బరి రైతుల సంఘం నాయకులు బొల్లు రామకృష్ణ, ఎస్ గోపాలకృష్ణ, జే కాశిబాబు, ఎల్ గోపాలరావు, పి అచ్యుతరామయ్య, కట్ట భాస్కరరావు, ఎం సుబ్బారెడ్డి,గుది బండి రమేష్ రెడ్డి, కోనేరు సతీష్, నరసింహారావు, లోకేష్, బి. సుబ్బారావు, బొబ్బా రమేష్, వి.రాంబాబు, జి శ్రీనివాస్, ఎం.నరేంద్ర, పి. కృష్ణ, ఎస్ రాంబాబు, వి.నాగరాజు, ఎం.శాంతరాజు, ఎం.సత్యనారాయణ,ఎన్. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఏలూరు జిల్లాతో పాటు పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి,ఎన్టీఆర్,కృష్ణా తదితర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో కోకో రైతులు తరలివచ్చారు.





## ఏలూరులో ఘోర రోడ్డు ప్రమాదం







**ఏలూరు, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు రూరల్ మండలం చోదిమెళ్ళ జాతీయ రహదారి పై గురువారం తెల్లవారు జామున భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వెనుక నుండి లారీని ఢీకొన్న రమణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు. బస్సులో ప్రయాణిస్తున్న 15 మందికి పైగా తీవ్ర గాయాలు అయ్యి ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ చికిత్స పొందుతూ మరణించాడు. హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్, సహాయక బృందం చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.(.) మరణించిన వారి వివరములు 1. బొందు భీమేశ్వరరావు 2. మట్టపర్తి భవానీ 3. జుత్తిగ భవానీ, మిగిలిన వారిని వారందరిని ప్రథమ చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా, వారిలో డ్రైవర్ మధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూమృతి,. చికిత్స పొందుచున్నవారి వివరములు 1. కోలా సురేఖ (భర్త) రాజాబాబు 2. కోలా రాజా బాబు (తండ్రి) వెంకట రావు 3. కోలా లిఖిత (తండ్రి) రాజా బాబు 4. వనమనీడి ఆది లక్ష్మీ (భర్త) వేంకటేశ్వరరావు 5. మద్దాల కీర్తి (తండ్రి), శ్రీనివాస రావు 6. మాచర్ల సుజాత (భర్త) సూర్య రావు 7. మండపాక బాలాజీ 8. మండపాక శ్రీ దేవి 9. మండపాక హరిణి 10. మండపాక శశి రేఖ 11. అర్నాలకంటి శ్రీ లక్ష్మి 12. కోట వేణి 13. జి. మణికంఠ (క్లీనరు) 14. పువ్వుల శ్యామ్ కుమార్ 15. శీలం ప్రకాష్ 16. ఎమ్ ప్రతాప్ 17.పి అక్కమ్మ 18. పి హేమ లత 19. గోణజా విజయ కుమార్ 20. రామిశెట్టి సోమ సత్యనారాయణ 21. టి. రవి కుమార్.

**క్షతగాత్రులను పరామర్శించిన ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

హైదరాబాద్ నుంచి అమలాపురం వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు చోదిమెళ్ళ బ్రిడ్జి వద్ద లారీ నీ ఢీకొట్టడంతో బస్సు లో ప్రయాణిస్తున్న 15 మందికి గాయాలు కాగా,ముగ్గురు మృతి చెందారు. బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరామర్శించారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. వారితో మాట్లాడి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ వైద్యులను కలెక్టర్ అదశించారు.

## ఘనంగా ప్రధమ వార్షికోత్సవ వేడుకలు



**ఏలూరు, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు నగరంలో బజాజ్ ఫిన్ కార్ఫ్ అనుబంధ సంస్థ డివిన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు మేనేజర్ దీప్తి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో సందర్భంగా ఉద్యోగులు వందన,భారతి,లలిత, హైమ, నవీన్ మేనేజింగ్ డైరెక్టర్ దీప్తి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు అందరూ సంస్థకు సహకరించి ముందుకు తీసుకువెళ్లాలని మేనేజర్ దీప్తి నాయుడు తెలియజేశారు.

## నేటి మహిళా మూర్తులే చైతన్య మూర్తులు .. కమిషనర్ రామచంద్ర రెడ్డి

**బీమవరం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




సమాజంలో దేశ అభివృద్ధిలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా సహాయ పడుతున్నారని, నేటి మహిళా మూర్తులే చైతన్య మూర్తులని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. జిల్లా సర్వోదయ మండలి, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సెయింట్ మేరిస్ హాస్పటల్లో డాక్టర్లు, నర్సులను సత్కరించి గుడ్డ సంచులను ఉచితంగా అందించారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ 72 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సెయింట్ మెరిస్ వ్యవస్థ లో నర్సులు, డాక్టర్లు అందిస్తున్న సేవలు అద్వితీయమని, పరిశుభ్రత లో కూడా ఈ ఆసుపత్రి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని అన్నారు. అదే విధంగా ప్లాస్టిక్ నిషేదంలో ప్రచారం చేయాలని, ప్లాస్టిక్ వల్లే కలిగే అనర్థాలను రోగులకు వివరించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మహిళ సాధికారత - ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ నిర్వహించి ఆసుపత్రి లో వైద్య సేవలు అందిస్తున్న 6 గురు డాక్టర్లు, నర్సులు డా గ్రాసియా, డా సిమ్మి, డా సింధు, సిస్టర్ మెరి, డా సెలీన్, ఎవో సిస్టర్ రెజ్జి లను సత్కరించామని అన్నారు. 76 మందికి ఉచితంగా గుడ్డ సంచులను అందించామని అన్నారు. నిషేద కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కడలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్కడా సాగు, త్రాగునీటి సమస్య తలెత్తకూడదు

### పంప్ హౌస్ వద్ద మొక్కలు నాటిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



**ఏలూరు, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



జిల్లాలో త్రాగునీరు, సాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. గురువారం దెందులూరు మార్కెట్ కమిటీ చెక్ పోస్టు సమీపంలోని ఏలూరు నగరానికి సాగునీటి సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును రెవిన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ, మత్స్యశాఖ, ఆర్ డబ్ల్యూఎస్, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా దెందులూరు కాలిబాట వంతెన వద్ద ఏలూరు కాల్వలో తూడు తొలగింపు పనులను కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి అవసరమైన సాగునీరు అందించడంతోపాటు ఏలూరు నగర ప్రజలకు త్రాగునీరు సరఫరాచేసే విషయంలో ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఏలూరు కాలువ ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నీటితో నింపేందుకు అవసరమైన పర్యవేక్షణకూడా చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ కెనాల్స్ నుండి అనధికార సాగునీటి వినియోగం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చేపల చెరువులకు అక్రమంగా నీటి మళ్లింపులేకుండా ఏలూరు కాలువ కు సంబంధించి జిల్లా పరిధిలోని 30 కిలోమీటర్ల మేర ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, తహశీల్దార్లు కాలువ గట్ల వెంబడి క్షేత్రస్థాయిలో పర్యటించి నిఘాఉంచాలన్నారు. రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, మత్స్యశాఖ అధికారులతో కూడిన బృందాలు గట్టినిఘా ఉంచాలన్నారు. అన్నిస్లూయిజ్ లపై కూడా నిఘా ఉంచాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలోని మంచినీటి నీరు చెరువులను కాల్వలను మూసివేసేలోగా పూర్తిస్థాయిలో నింపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా సాగు, త్రాగునీటికి ఎటువంటి కొరతా లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతంలోని పొలాలకు సాగునీరు, గ్రామాలకు త్రాగునీటి కొరత లేకుండా చూడాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న తూడు, గుర్రపుడెక్క వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు కాలువ ద్వారా సాగు, తాగునీరు అందించే అంశంపై వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి . నాగార్జునరావు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని, తిరిగి మార్చి 25 నుంచి ఏప్రిల్ 25వ తేదీ వరకు నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఏలూరు కాలువ మూడున్నర అడుగుల మేర ఉందని వివరించారు. జిల్లా కలెక్టర్ వారి సూచన మేరకు రైతాంగానికి, ఏలూరు నగరప్రజల అవసరమైన త్రాగునీటి అవసరాలకు నీరు విడుదల చేయడంలో పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వాటర్ పంప్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మొక్కలు నాటారు. కలెక్టర్ వెంట ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం.ఆర్. పెదబాబు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్,నగరపాలక సంస్థ కమిషనీర్ భానుప్రతాప్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా మత్స్యశాఖ జెడి నాగలింగాచార్యులు, ఇంజనీర్లు పి . సుబ్రహ్మణేశ్వరరావు, ఎస్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసీల్దార్లు సుమతి, రమాదేవి,పూర్ణ,శ్రీనివాస్, నీటిపారుదల సంఘాల చైర్మన్ వెలమటి రామచంద్రప్రసాద్, సాగునీటి సంఘాల అధ్యక్షులు నెరుసు వెంకటరమణ, మాజీ సర్పంచ్ లుకలాపు సత్యనారాయణ, సాగునీటి సంఘం సభ్యులు బోసి ఎఫ్రాయిమ్, స్థానిక రైతులు ఉన్నారు.

## ఈనెల 11న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి...




**ఏలూరు, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఈనెల 11వ తేదీన ఏపి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఏపి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు పిలుపునిచ్చారు.స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు విలేకరుల సమావేశం జరిగింది.ఈ విలేకరుల సమావేశంలో పోరుమామిళ్ల సుబ్బారాయుడు మాట్లాడుతూ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్,పారిశుధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ ఉద్యోగ,కార్మికుల వేతనాల చెల్లింపులు మున్సిపల్ శాఖ నుండే చెల్లించాలని, ఉద్యోగులకు, కార్మికులకు సాంఘిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెరుగుదలపై గత సమ్మెలో నాటి ప్రభుత్వ ఒప్పందం తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ ప్రాంతాలలో సిబ్బంది పెరిగిన కారణంగా పారిశుధ్య కార్మికులపై పని భారం పెరిగింద ని,పెరిగిన జనాభా ప్రాతిపదికన సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు.విది నిర్వహణలో మరణించిన, పదవీ విరమణ చేసిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని కోరారు.కాంట్రాక్ట్ ఇంజనీరింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల స్వీపర్లలకు జీతాలు పెంచాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కూటమి ప్రభుత్వం ఏపీ మున్సిపల్ వర్కర్ సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 11న జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో జిల్లా నుండి పెద్ద ఎత్తున మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ సిబ్బంది,ఇతర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఏపి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూనపాముల విగ్నేష్,భజంత్రీ శ్రీనివాస్ మాట్లాడారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,కంకిపాటి బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు, సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఏపి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డికర్ల నాగబాబు,సహాయ కార్యదర్శి బొక్క శ్రీనివాసరావు, ఒరత్ బాలు, యలగాల శివకుమార్, ప్రసాద్,కాకాని సుబ్బారావు,మాడుగుల జగదీష్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ నరసన్నకు వెండి పుష్పాలహారం వితరణ.



**కోరుకొండ మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి మెండ్రేటి కుటుంబ సభ్యులు వెండి పుష్పాలహారాన్ని వితరణ చేశారు. గురువారం కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో దాతలు స్వామివారికి నిత్య కైంకర్యంలో అలంకరణ నిమిత్తం బొమ్మూరు రాజమహేంద్రవరం రూరల్ వాస్తవ్యులు మెండ్రేటి ఏలేశ్వరావు,మాతృమూర్తి మెండ్రేటి వెంకట రత్నకుమారి స్వామివారికి వెండి పుష్పాలహారాన్ని ఆలయ సిబ్బంది, అర్చకుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమములో ఆలయ అర్చకులు పెదపాటి గిరిధర్, అన్నవరం దేవస్థానం సిబ్బంది టీఎన్ రాంజీ, రవీంద్ర మాస్టర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 14వ తారీఖున చలో పిఠాపురం



**సీతానగరం మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

లి సీతానగరం జీవీకే ఫంక్షన్ హాల్ లో జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని కార్యకర్తలకు జన సైనికులకు వీర మహిళలకు అభిమానులకు పిలుపునిచ్చారు జనసేన పార్టీ ఆవిర్భవ దినోత్సవం ఒక పండగ వాతావరణం లా జరుపుకోవాలని అన్నారు జనసేన పార్టీ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 100% ఘన విజయం సాధించిన తర్వాత జరుపుకునే మొట్టమొదటి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక ఉత్సవంలా జరుపుకోవాలని అన్నారు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ పెద్దలు నిర్ణయం తో 14వ తేదీన ఆవిర్భవ సభ విజయవంతం కోసం రాజానగరం నియోజవర్గం గౌరవ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో సీతానగరం మండలం జీవికే ఫంక్షన్ హాల్ నందు జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సభ విజయవంతం చేయడానికి జనసేన పార్టీ నాయకులకు జనసైనికులకు వీర మహిళకు దశ దిశ నిర్దేశించారు అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ను జన శ్రేణులు మధ్య ఆవిష్కరించారు.

## చింతలూరు స్కూల్‌కి స్పీకర్,మైక్ సిస్టమ్ బహూకరణ



**ఆలమూరు మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆలమూరు మండలం చింతలూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సామర్లకోట గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గిడుతూరి మల్లేశ్వరరావు తన కుమారుడు శ్రీరామ్ భరద్వాజ్ పుట్టినరోజు సందర్భంగా సుమారు పదివేల రూపాయలు విలువ చేసే స్పీకర్లు,మైక్ సిస్టమ్ బహూకరించారు. సోషల్ మీడియాలో ఈ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల బోధనాకృత్యాల వీడియోలు చూసి ఆకర్షితులై పాఠశాల అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం కావడానికి వీటిని బహురిస్తున్నట్టు దాత తెలిపారు. మండల విద్యాశాఖాధికారి బి. అప్పాజీ చేతుల మీదుగా గురువారం వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు కి అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ పాఠశాలకు కుమారుని పుట్టినరోజును కుటుంబ సభ్యులతోనే కాదు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయం చేయాలన్న ఆలోచనతో విద్యార్థులకు ఉపయోగపడే వీటిని బహుకరించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం నుంచి పొందే సౌకర్యాలే కాకుండా ఇలా దాతలు నుంచి కూడా పాఠశాల బలోపేతానికి అవసరమగు మిగతా సౌకర్యాలు కల్పించుకోవాలని తెలిపారు. ఇటీవల అనేక మంది దాతల సహాయ సహకారాలతో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం ద్వారా పాఠశాలను అభివృద్ధి పరుస్తున్న ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ లను మండల విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు,ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి అపర్ణ పాల్గొన్నారు..

## యువతకు హెల్పర్ ఎలక్ట్రిషియన్ కోర్సుల్లోఉచిత శిక్షణ.

**ఏలూరు, మార్చి 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి.యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ టర్మ్ కోర్స్ క్రింద హెల్పర్ ఎలక్ట్రిషియన్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. చివరి తేది 15-03-2025. వివరాలకు 9493482414 నెంబర్ ను సంప్రదించవచ్చన్నారు.

# అతడిని జట్టులో స్పేర్ టైర్ కంటే ఘోరంగా వాడేశారు: సిద్ధూ

**టీమ్ ఇండియాలో సైలెంట్ కిల్లర్ కేఎల్ రాహుల్‌ను మాజీ క్రికెటర్ సిద్ధూ పొగడ్తలతో ముంచెత్తాడు. జట్టుకు ఏ అవసరం ఉన్నా.. అతడు బాధ్యత తీసుకొనేందుకు సిద్ధంగా ఉంటాడన్నాడు. స్టార్ స్పోర్ట్స్‌లో జరిగిన కార్యక్రమంలో సిద్ధూ మాట్లాడుతూ.. "మీరు కేఎల్ రాహుల్‌ను చూడండి.. స్పేర్ టైర్‌ను కూడా అలా వాడి ఉండరు. మీరు అతడితో వికెట్ కీపింగ్ చేయిస్తారు.. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కి దింపుతారు.. ఒక్కోసారి ఓపెనింగ్‌కి పంపిస్తారు. ఇక బీజీటీ (బోర్డర్ గావస్కర్ ట్రోఫీ) వచ్చిందంటే.. పేసర్లను తట్టుకోవడానికి మూడో స్థానంలో వెళ్లు గురూ అంటారు. మళ్లీ ఓపెనింగ్ చేయి అంటారు.**



అసలు వన్డే క్రికెట్‌లో ఓపెనింగ్ చాలా తేలిక.. కానీ, టెస్ట్ క్రికెట్ ఇన్నింగ్స్ ప్రారంభించడం ఈ భూమ్మీద అత్యంత కష్టమైన పని. మీకు ఎక్కడ పరిస్థితి సంక్లిష్టంగా ఉంటుందో.. అక్కడే ఆడమని రాహుల్‌ను కోరతారు.. అతడు అంగీకరిస్తాడు. ఏనాడు కాదనడు. ఇదీ.. నిస్వార్థమైన ఆటతీరు. దేశం కోసం నిస్వార్థంగా త్యాగం చేసేవారు గొప్పవారు. ఇలానే భగత్ సింగ్ చేశారు. అందుకే ఆయనకు అంత పేరొచ్చింది" అని సిద్ధూ తనదైన శైలిలో భావోద్వేగంగా చెప్పాడు.

ఛాంపియన్స్ ట్రోఫీలో కేఎల్ రాహుల్ తన కెరీర్‌లో 3,000 పరుగులు పూర్తి చేశాడు. ఆస్ట్రేలియాపై సెమీస్‌లో కేవలం 34 బంతుల్లో 42 పరుగులు సాధించి జట్టుపై ఒత్తిడి తగ్గించి విజయం అందించాడు. కెరీర్‌లో 84 వన్డేలు ఆడిన రాహుల్ 3,009 పరుగులు చేశాడు. 88 స్ట్రైక్ రేట్‌తో.. 48.53 సగటుతో ఆడాడు. మొత్తం ఏడు శతకాలు, 18 అర్ధశతకాలు అతడి పేరిట ఉన్నాయి. ఇక ఐసీసీ టోర్నీల్లో 24 మ్యాచ్‌లు ఆడి 61 సగటుతో 919 పరుగులు చేశాడు. వీటిల్లో రెండు శతకాలు, నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి.

### అక్షర్ కంటే అతడు ముందొచ్చి ఉండాలి: కుంబ్లే

బ్యాటింగ్ ఆర్డర్‌లో అక్షర్ పటేల్ కంటే ముందే కేఎల్ రాహుల్ వచ్చి ఉండాల్సిందని మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డాడు. ఓ క్రీడా ఛానెల్‌తో మాట్లాడుతూ " విరాట్ కోహ్లీతో కలిసి అక్షర్ మంచి భాగస్వామ్యం నిర్మించాడు. కానీ, కేల్ ఆ స్థానంలో వచ్చినా 30 పరుగులు చేసి ఉండేవాడు. కానీ, అతడు మీరు విజయతీరాలకు చేరేలా చూసుకొంటాడు. గతంలో అతడు ఆ పని నిలకడగా చేశాడు. అతడో క్లాస్ ఆటగాడు. ఈ ఇన్నింగ్స్ కచ్చితంగా అతడిలో ఆత్మవిశ్వాసం నింపుతుంది. అతడిపై చాలా ఒత్తిడి ఉంది. ఒక్క ఇన్నింగ్స్‌లో రాణించకపోయినా.. ప్రపంచం మొత్తం అతడి వెంటపడుతుంది. కానీ, నేడు అతడు తన సత్తా చాటాడు" అని కుంబ్లే పేర్కొన్నాడు. ఈ టోర్నీలో మూడు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేసిన అతడు 96 స్ట్రైక్ రేటుతో రెండు సార్లు 40కిపైగా స్కోర్లు చేశాడు.

# మైదానంలో అదేమి తిండి పాక్..

# 'ఆటలో అరటిపండు' వివాదం..!

**ఛాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య పాకిస్థాన్ ప్రస్థానం లీగ్ దశలోనే ఘోరంగా ముగిసిపోయింది. ఈ విషయాన్ని ఆ దేశ క్రీడాప్రియులు ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ వ్యాఖ్యలతో జట్టు డైట్‌పై వివాదానికి బీజం పడింది. టెన్ స్పోర్ట్స్‌లో జరిగిన కార్యక్రమంలో వసీం అక్రమ్ మాట్లాడుతూ "అది ఒకటోదో.. రెండోదో డ్రింక్స్ బ్రేక్ అనుకుంటా.. ఓ ప్లేట్ నిండా అరటిపండ్లు మైదానంలోని పాక్ ఆటగాళ్ల వద్దకు వెళ్లాయి. వాటిని ఆహారంగా తీసుకొనే కోతులు కూడా అన్ని తినవు. అదే ఇమ్రాన్ ఖాన్ మా కెప్టెన్‌గా ఉండుంటేనా.. మమ్మల్ని తన్నేవాడు" అని పేర్కొన్నాడు.**



ఈ వ్యాఖ్యలను ఓ ఫ్యాన్ తప్పుపట్టాడు. "ఆటగాళ్లను వారి ఆహారం ఆధారంగా కామెంట్ చేసి.. దానిని క్రీడా విశ్లేషణగా చెప్పడం మూర?త్వం" అని పేర్కొన్నాడు. దీనికి అక్రమ్ కూడా అంతే దీటుగా స్పందించాడు. "సర్, నేను మీ పిల్లల కోసం బాధపడుతున్నా. మీరు కచ్చితంగా వారిని బెత్తంతోనే కొడతారు" అని వ్యాఖ్యానించాడు.

ఇక అక్రమ్ వ్యాఖ్యలపై భారత మాజీ క్రికెటర్ యోగ్‌రాజ్‌సింగ్ తీవ్రంగా స్పందించాడు. "ఓ మాజీ స్టార్ ఆటగాడు ఇటీవల మాట్లాడుతూ.. అరటిపండ్లు ఎక్కువగా తినేవారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. నేనే అక్కడ ప్రధాన మంత్రిని అయితే.. అతడిని దేశం విడిచి వెళ్లమని ఆదేశించేవాడిని" అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

ఛాంపియన్స్ ట్రోఫీలో ఓటమి తర్వాత అక్రమ్ పాక్ జట్టు విషయంలో తీవ్ర నిరాశకు లోనయ్యాడు. జట్టుకు కోచ్‌గా చేసే ఉద్దేశం లేదని వెల్లడించాడు. "నేను ఆటగాళ్లకు లేదా బోర్డుకు సాయపడటానికి ఉచితంగా అందుబాటులో లేనని గతంలోనే చెప్పాను. అంతకు ముందు జట్టు, బోర్డుతో కలిసి పనిచేసిన వకార్‌యూనిస్ వంటి ఆటగాళ్లతో వారు ప్రవర్తించిన తీరు చూశాను. ఈ వయస్సులో వాటిని తట్టుకొనే శక్తి నాకులేదు" అని పాక్ జట్టు కోచ్‌ల పరిస్థితిని వెల్లడించాడు.

### 90ల ఆటగాళ్లు దూరంగా ఉండాలి: లతీఫ్

మాజీలు వసీం అక్రమ్, వకార్ యూనిస్‌లు పాక్ జట్టుపై చేసిన వ్యాఖ్యలపై మాజీ ఆటగాడు రషీద్ లతీఫ్ ఘాటుగా స్పందించాడు. "మరో ప్రపంచకప్ గెలిచేందుకు 17 ఏళ్లు పట్టింది. ఎందుకంటే 90ల్లోని పాక్ ఆటగాళ్లు క్రికెట్‌ను వదిలిపెట్టలేదు. వారిని జట్టు, మేనేజ్‌మెంట్ నుంచి దూరంగా ఉంచాలి. వారు చాలాకాలం సేవలు చేశారు. ఇక విశ్రాంతి తీసుకోవాలి" అని రషీద్ లతీఫ్ పేర్కొన్నాడు. ఇక అక్రమ్, యూనిస్‌ను దూబాయ్ కుర్రాళ్లు అంటూ ఎద్దేవా చేశాడు. వారు పరస్పరం పొగుడుకుంటూ మజా చేస్తున్నారన్నాడు. కెరీర్ మొత్తం వారు పరస్పరం పోట్లాడుకొంటూ పాక్ క్రికెట్‌ను ఇబ్బంది పెట్టారని

# సెమీస్‌లో ఓటమి.. ఐసీసీ షెడ్యూలింగ్‌పై మిల్లర్ విమర్శలు

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో దక్షిణాఫ్రికాకు చుక్కెదురైంది. గ్రూప్ స్టేజ్‌లో టాప్‌గా నిలిచిన సఫారీ జట్టుకు సెమీస్‌లో మాత్రం న్యూజిలాండ్ చేతిలో భంగపాటు తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ 362 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో డేవిడ్ మిల్లర్ శతకం బాదినా 312 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. దీంతో 50 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఓటమిపాలైంది. అయితే, షెడ్యూల్ కారణంగానే తమకు తగినంత సమయం దొరకలేదని.. స్వల్ప వ్యవధిలో దుబాయ్‌కు వెళ్లి రావడం ఇబ్బందిగా మారిందనే అభిప్రాయం వ్యక్తంచేశాడు.**



"కేవలం గంటా 40 నిమిషాల విమాన ప్రయాణమే. కానీ, అలా మేం రెండుసార్లు ప్రయాణించడం సరైంది కాదు. దుబాయ్‌కు సాయంత్రం 4 గంటలకు వచ్చాం. భారత్ – కివీస్ మ్యాచ్ ముగిసిన తర్వాత రోజు ఉదయం 7.30 గంటలకు మళ్లీ పాక్‌కు వచ్చేశాం. ఐదు గంటల పాటు విమానంలో ప్రయాణించినట్లు కాదు కానీ ఈ మ్యాచ్‌కు సన్నద్ధమయ్యేందుకు మాత్రం తగినంత సమయం దొరకలేదని భావిస్తున్నాం. సెమీస్‌లో గెలిచిన కివీస్ తుది పోరులోనూ విజయం సాధిస్తుందని భావిస్తున్నా. తప్పకుండా గొప్ప ఫైనల్ అవుతుందని ఆశిస్తున్నా" అని మిల్లర్ వ్యాఖ్యానించాడు.

### ఏమైందక్కడ?

గ్రూప్ స్టేజ్‌లో చివరి మ్యాచ్ వరకూ సెమీస్‌లో ఏ జట్టు ఎవరితో తలపడుతుందనేది తేలలేదు. అప్పటికి భారత్ సెమీస్‌కు చేరుకోవడంతో ఆ మ్యాచ్ దుబాయ్‌లోనే జరుగుతుందని షెడ్యూల్ ప్రకారం తెలిసిందే. దీంతో గ్రూప్ B నుంచి నాకౌట్‌కు చేరుకున్న ఆసీస్, దక్షిణాఫ్రికా రెండు టీమ్‌లూ దుబాయ్‌కు చేరుకున్నాయి. గ్రూప్ స్టేజ్ చివరి మ్యాచ్‌లో కివీస్‌పై భారత్ గెలిచి అగ్రస్థానానికి చేరుకుంది. దీంతో తొలి సెమీఫైనల్ కోసం ఆసీస్ అక్కడే ఆగిపోయింది. దక్షిణాఫ్రికా జట్టు ఒక్క రోజు వ్యవధిలోనే దుబాయ్ నుంచి బయల్దేరి పాక్‌కు వెళ్లిపోయింది.

# సెమీస్‌లో మేం గెలవడానికి భారత్‌తో ఆడిన మ్యాచే కారణం

## మిచెల్ శాంట్నర్




**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ ఫైనల్‌కు చేరుకుంది. రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన కివీస్.. టీమ్‌ఇండియాతో టైటిల్ పోరుకు సిద్ధమవుతోంది. ఇరు జట్ల మధ్య గ్రూప్ స్టేజ్‌లో మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. అందులో భారత్ విజయం సాధించింది. అయితే, ఆ మ్యాచ్‌లో తాము ఓడిపోయినా.. టీమ్‌ఇండియాను ఒత్తిడికి గురిచేయడం మాకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని కివీస్ సారథి మిచెల్ శాంట్నర్ వెల్లడించాడు. దక్షిణాఫ్రికాతో సెమీస్ విజయం అనంతరం శాంట్నర్ మాట్లాడాడు.**

"ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం బాగుంది. నాణ్యమైన జట్టు నుంచి మాకు సవాల్ ఎదురైంది. మళ్లీ దుబాయ్‌లో అడుగు పెట్టబోతున్నాం. ఇప్పటికే అక్కడ భారత్‌తో మ్యాచ్ ఆడాం. అందులో ఓటమి పాలయ్యాం. కానీ, టీమ్‌ఇండియాను ఒత్తిడికి గురిచేశామనే ఆత్మవిశ్వాసంతో లాహోర్‌కు చేరుకొని.. గెలిచాం. రచిన్, కేన్ విలియమ్సన్ అద్భుత శతకాలతో భారీ స్కోరుకు బాటలు వేశారు. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీసి సఫారీ జట్టుకు కష్టంగా మార్చాం. మా జట్టులో ముగ్గురు స్పిన్ ఆల్‌రౌండర్లు ఉన్నారు. దాంతో నా పని తేలికైంది. పేసర్ మ్యాట్ హెన్రీ భుజం నొప్పితో బాధపడుతున్నాడు. ఫైనల్‌కు ఇంకా సమయం ఉంది. ఆలోగా అతడు సిద్ధమవుతాడని భావిస్తున్నాం. ఫైనల్‌లో భారత్‌ను ఢీకొట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఇక టాస్‌ను కోల్పోవడం కూడా ఒక్కోసారి బాగుంటుంది" అని శాంట్నర్ వెల్లడించాడు.

### మేమిద్దరం ఇంకాస్త బెటర్‌గా ఆడాల్సింది: టెంబా బవుమా

"న్యూజిలాండ్ నిర్దేశించిన లక్ష్యం ఎక్కువే. 350 పరుగుల్లోపే ఉంటే మేం ఛేదించేందుకు ఎక్కువ అవకాశాలు ఉండేవని భావిస్తున్నా. కొన్ని మంచి భాగస్వామ్యాలు నిర్మించినా.. అవి సరిపోలేదు. 125/1 స్కోరుతో ఉన్నప్పుడు నేను, వాండర్ డసెన్ దూకుడుగా ఆడితే బాగుండేది. కానీ, తర్వాత వచ్చిన బ్యాటర్లకు మేం సరైన పునాది వేయలేకపోయాం. ఆ సమయంలో ప్రత్యర్థికి వికెట్ ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే అలా నెమ్మదిగా ఆడాం" అని దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా వ్యాఖ్యానించాడు.

# వన్డేలకు స్మిత్ వీడ్కోలు



**దుబాయ్:**

**ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవెన్ స్మిత్ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ ఫార్మాట్ నుంచి తక్షణమే రిటైరవుతున్నట్లు అతడు బుధవారం ప్రకటించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో సెమీఫైనలే స్మిత్‌కు చివరి వన్డే. అతడు టెస్టులు, టీ20 క్రికెట్లో కొనసాగుతాడు. 35 ఏళ్ల స్మిత్.. గాయపడ్డ కమిన్స్ స్థానంలో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు నాయకత్వం వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం మ్యాచ్ ముగిసిన తర్వాత సహచరులకు అతడు తన రిటైర్మెంట్ విషయం చెప్పాడు. "వన్డేల్లో నా ప్రయాణం గొప్పగా సాగింది. ప్రతి క్షణాన్నీ ఆస్వాదించా. ఎన్నో మంచి జ్ఞాపకాలున్నాయి. రెండు ప్రపంచకప్‌లు గెలవడం అన్నింటికన్నా హైలైట్" అని క్రికెట్ ఆస్ట్రేలియా విడుదల చేసిన ప్రకటనలో స్మిత్ పేర్కొన్నాడు.**

2015, 2023లో వన్డే ప్రపంచకప్ గెలిచిన ఆసీస్ జట్టులో స్మిత్ కీలక సభ్యుడు. 2015, 2021లో అతడు 'వన్డే ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డును గెలుచుకున్నాడు. "ఆస్ట్రేలియా 2027 ప్రపంచకప్‌నకు సన్నద్ధం కావాలి. రిటైర్మెంట్‌కు ఇదే సరైన సమయమని భావించా" అని స్మిత్ అన్నాడు. ఇంకా క్రికెట్ ఆడే సత్తా తనలో ఉందని, జూన్‌లో జరిగే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ కోసం చూస్తున్నానని చెప్పాడు.

లెగ్‌స్పిన్నర్‌గా మొదలెట్టి..: వన్డేల్లో మంచి రికార్డు స్మిత్ సొంతం. లెగ్‌స్పిన్నర్‌గా అరంగేట్రం చేసి బ్యాటర్‌గా ఎదిగిన అతడు.. 15 ఏళ్ల వన్డే కెరీర్‌లో ఎన్నో చక్కని ఇన్నింగ్స్‌లు ఆడాడు. 170 మ్యాచ్‌ల్లో 43.28 సగటుతో 5800 పరుగులు చేశాడు. ఇందులో 12 శతకాలు, 35 అర్ధశతకాలు ఉన్నాయి. స్మిత్ వన్డేల్లో 28 వికెట్లు కూడా పడగొట్టాడు. అద్భుతమైన వన్డే కెరీర్ అతడి సొంతమని క్రికెట్ ఆస్ట్రేలియా ముఖ్య కార్యనిర్వహణ అధికారి టాడ్ గ్రీన్‌బెర్గ్ అన్నాడు. "స్టీవ్‌కు అభినందనలు. అతడి వన్డే కెరీర్ గొప్పగా సాగింది. ఈ ఫార్మాట్లో ఆస్ట్రేలియా తరఫున ఎన్నో విలువైన ప్రదర్శనలు చేశాడు" అని చెప్పాడు. "గొప్ప వన్డే రికార్డు స్మిత్ సొంతం. ఆస్ట్రేలియా మేటి వన్డే ఆటగాళ్లలో అతడు ఒకడు" అని ఆస్ట్రేలియా సెలక్షన్ కమిటీ ఛైర్మన్ జార్జ్ బెయిలీ అన్నాడు.

తెలుగురాష్ట్రం దినపత్రిక



# ఓటీటీ లోకి మిస్టరీ థ్రిల్లర్



మలయాళ సినిమాల ప్రత్యేకత ఏమిటంటే, వినూత్నమైన కథాంశాలు, సహజమైన నటన, అద్భుతమైన టెక్నికల్ వర్క్. ఈ కారణాల వల్ల మలయాళ సినిమాలపై ఇతర భాషా ప్రేక్షకులకు ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు ఈ సినిమాలను మరింత విస్తృతంగా ప్రపంచానికి చేరువ చేస్తున్నాయి. తాజాగా 'ది సీక్రెట్ ఆఫ్ ఉమెన్' అనే మలయాళ సినిమా గురించి అందరిలోనూ ఆసక్తి పెరుగుతోంది. ఈ సినిమా త్వరలోనే సన్ నెక్స్ట్ ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించడం జరిగింది.

**%ది సీక్రెట్ ఆఫ్ ఉమెన్ స్టోరీ లైన్**

ఈ చిత్రానికి ప్రజేస్ సేన్ కథ, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా, దర్శకత్వం కూడా వహించారు. అలాగే నిర్మాతగానూ వ్యవహరించారు. సినిమా ప్రధానంగా జీనా %-% సెంథిల్, ఎల్డో %-% షీలా అనే రెండు జంటల మధ్య నడుస్తుంది. ఈ రెండు జంటల మధ్య అనుబంధం ఏమిటి? వారి సంబంధంలో ఎలాంటి మలుపులు ఉంటాయి? అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తం. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం, ఆసక్తికరమైన కథనంతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుందని అంటున్నారు. ఈ చిత్రంలో నిరంజన అనూప్, అజూ వర్గీస్, శ్రీకాంత్ మురళి ముఖ్యమైన పాత్రల్లో నటించారు. వీరిలో అజూ వర్గీస్, శ్రీకాంత్ మురళి మలయాళ సినీ ప్రియులకు సుపరిచితమైన నటులే. అదే విధంగా నిరంజన అనూప్ కూడా తన ప్రత్యేకమైన నటనతో అభిమానులను సంపాదించుకుంది. ఇప్పటికే వీరు పలుచిత్రాల్లో నటించి, ఇతర భాషా ప్రేక్షకులకు సుపరిచితులయ్యారు.

**ఓటీటీ రిలీజ్ %-% సన్ నెక్స్ట్ ద్వారా స్ట్రీమింగ్**

ఈ సినిమాను మలయాళంలోని ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ సన్ నెక్స్ట్ లో స్ట్రీమ్ చేయనున్నారు. ప్రస్తుతం స్ట్రీమింగ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇది త్వరలోనే వెల్లడించనున్నారు. మిస్టరీ థ్రిల్లర్‌లను ఆసక్తిగా వీక్షించే ప్రేక్షకులకు ఈ సినిమా ప్రత్యేకమైన అనుభూతిని కలిగించే అవకాశం ఉంది. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్, టీజర్ ఇంకా విడుదల కాలేదు. అయితే కథను బట్టి చూస్తే మహిళల గుట్టు అనే కాన్సెప్ట్ చుట్టూ తిరిగే కథనమని తెలుస్తోంది. మలయాళ చిత్రాలు ప్రధానంగా కథానాయకులను మాత్రమే కాకుండా, కథానాయికల పాత్రలను కూడా బలంగా మలిచే విధానానికి ప్రసిద్ధి. ఇదే విధంగా ఈ చిత్రంలో కూడా మహిళా ప్రధానమైన అంశం ఉండే అవకాశం ఉంది. ఇటీవల ఓటీటీలు విస్తృతంగా పెరుగుతున్నాయి. మలయాళ సినిమా ఇండస్ట్రీ నుంచి ఎన్నో ప్రయోగాత్మక చిత్రాలు వస్తుండటం విశేషం. 'ది సీక్రెట్ ఆఫ్ ఉమెన్' కూడా ఓ వైవిధ్యమైన కథతో, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను అలరించే అవకాశం ఉంది. త్వరలోనే స్ట్రీమింగ్ డేట్ అనౌన్స్ కానుండటంతో, సినిమా విడుదలను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కథ, తారాగణం, మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యం కారణంగా ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. సన్ నెక్స్ట్ ఓటీటీ ద్వారా సినిమా స్ట్రీమ్ కానుండటంతో, మలయాళ ప్రేక్షకులతో పాటు ఇతర భాషా ప్రేక్షకులు కూడా దీన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కాలేజ్ డేస్ లోకి వెళ్ళిపోయిన రష్మిక..!

రష్మిక మందన్నా మరోసారి తన సహజమైన అందంతో అభిమానుల మనసులు దోచేసింది. మేకప్ లేకుండా, సంప్రదాయ చీరకట్టులో కనిపించిన ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గోల్డెన్ బ్రౌన్ చీర, నీలం రంగు బ్లౌజ్‌లో, సొగసైన వయ్యారంతో ఈ నేషనల్ క్రష్ స్టన్నింగ్ లుక్ ఇచ్చేసింది. సింపుల్ స్టైల్, హాయిగా చిరునవ్వుతో రష్మిక క్యాజువల్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ మరింత ఆకట్టుకుంది. ఈ ఫోటోలను రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, చివరి నిమిషంలో మేకప్, హెయిర్‌స్టైల్ అన్నీ తానే చేసుకోవాల్సి రావడంతో ఇలా అయ్యిందని సరదాగా చెప్పింది. తన ఫ్రెండ్ ఫోటోలు తీయడంతో, ఇది పూర్తిగా కాలేజీ రోజులను గుర్తుచేసేలా ఉందని చెప్పింది. సాధారణంగా ఫ్యాన్సీ అవుట్‌ఫిట్స్, ట్రెండీ లుక్స్‌తో కనిపించే రష్మిక.. ఈసారి సంప్రదాయ హంగులతో మెరిసిపోయింది. ఫోటోలలో రష్మిక చూపించే మెలోడి కంటే, ఆమె హావభావాలే ప్రధాన ఆకర్షణగా మారాయి. ఎక్కడ చూసినా ముద్దుగా, క్యూట్‌గా కనిపించే ఈ భామ.. నలుపు రంగు గాజులతో, లేత జుంకాలతో పర్ఫెక్ట్ ట్రెడిషనల్ లుక్ ఇచ్చింది. కేవలం డ్రెస్ మాత్రమే కాదు, తన ఎక్స్‌ప్రెషన్స్ ద్వారా కూడా ఆమె అందాన్ని కొత్త ఎత్తుకు తీసుకెళ్లింది. చిరునవ్వుతో రష్మిక ఇచ్చిన ఫోటోలు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ ఫోటోలు భారీ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇదే నీ బెస్ట్ లుక్, రష్మికా.. నువ్వు ఇలానే ఎప్పుడూ ఉండాలి, సింప్లిసిటీకి నువ్వే బెస్ట్.. అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. రష్మిక అందానికి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ ఫాలోయింగ్ పెరిగిపోతుంది. ఇక అమ్మడు ఇటీవల యానిమల్ - పుష్ప 2 - ఛావా సినిమాలతో కెరీర్ బిగ్గెస్ట్ హిట్స్ ను సొంతం చేసుకుంది.



# నల్ల కోకలో మిల్కీ సోయగాల వల

అసలే మిల్కీ అందం.. ఆపై కొంటె చూపుల బాణాలు విసురుతోంది. అలా ఏటవాలుగా వెనక్కి చూస్తూ, నల్ల కోక సొగసును, సన్నజాజి నడుమును ఆవిష్కరిస్తోంది. ఆల్ బ్లాక్ లో మిల్కీ షైనీ లుక్స్ మతులు చెడగొడుతున్నాయి. ప్రియుడు విజయ్ వర్మ నుంచి బ్రేకప్ అయిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో యూత్ ని డైవర్ట్ చేయడానికే ఈ ఫోటోషుట్ అని భావించాల్సి ఉంటుంది. తనదైన అందం, రూపలావణ్యంతో రెండు దశాబ్దాల కెరీర్ ని సునాయాసంగా లాగించేసింది తమన్నా. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా అవకాశాలు అందుకునే ప్రతిభావనిగా నిరూపించుకుంది. మిల్కీ అందం ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తోంది. మూడు చోట్లా మూడు ముక్కలాటలో ఆరితేరిపోయింది. మరోవైపు వెబ్ సిరీస్ లలోను అవకాశాలు అందుకుంటూ ఓటీటీ క్వీన్ గా సత్తా చాటుతోంది. తమన్నా నటించిన %-%ఓదెలా 2%-% విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ సినిమాని ప్రమోట్ చేయడంలో తమన్నా స్పీడ్ గా ఉంది. ఇటీవలే టీజర్ విడుదలై ఆకట్టుకుంది. దైవ శక్తి గురించిన చిత్రం %-%ఓదేలా2%-%. తమన్నా ఇటీవల ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానాదులు ఆచరించి, అనంతరం పూజల్లో తరించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. వీలున్న ప్రతి వేదికపైనా తమన్నా టీమ్ ఓదెలా 2 కి ప్రచారం కల్పిస్తోంది.

# ఒడిషాలో మహేష్‌బాబు షూటింగ్



ఎస్ఎస్ రాజమౌళి- మహేష్‌బాబు కాంబోలో తెరకెక్కుతున్న కొత్త సినిమా షూటింగ్ కొనసాగుతోంది. పీరియాడికల్ ఫారెస్ట్ అడ్వెంచరస్ ఫిల్మ్‌గా ఈ సినిమా చిత్రీకరణ ఇటీవల హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మొదటి షెడ్యూల్ చిత్రీకరణ కోసం ఒడిషాలోని కోరాపుట్ అటవీ ప్రాంతానికి చిత్ర యూనిట్ బుధవారం తరలి వెళ్లింది. 20 రోజులపాటు ఇక్కడ షఉటింగ్ జరగనుంది. గతేడాది డిసెంబర్‌లో రాజమౌళి అక్కడి అటవీ ప్రాంతానికి వెళ్లి అక్కడి షఉటింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విజయేంద్రప్రసాద్ ఈ సినిమాకు కథను, ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కెఎల్ నారాయణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ సినిమా తొలి భాగం 2027 విడుదలవుతుంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339